జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

కృష్ణ ఆదివారం 4 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 04 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## తెలంగాణ నుంచే ఇవన్నీ నేర్చుకున్నాను

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందు ఉండాలి
- ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు
- వంద మైళ్ళ ప్రయాణం కూడా ఒక్క అడుగుతో ప్రారంభం అవుతుంది
- రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం
- తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది
- ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించింది

జగిత్యాల


జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల - మిగతా3లో

# ఏపీకి ఆర్థిక కష్టాలు

- ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ కఠినంగా మారుతోందన్న అభిప్రాయం బలపడుతోంది.
- 2014 జూన్ 2 న రాష్ట్ర విభజన జరిగినప్పటినుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలేకపోయిందన్నది వాస్తవం.
- రాజకీయంగా తీవ్రమైన పోటీ ఉండటంతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు అనేక ఉచిత హామీలు ఇస్తూ వచ్చాయి
- అదే సమయంలో ఆదాయ వనరులు బలపడకపోవడం రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది
- మధ్యతరగతి, దిగువ తరగతికి ఊరట కలిగించాలన్న ఉద్దేశంతో అనేక వస్తువులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు
- దీని వల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది
- ఏపీకి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు అప్పుడే వినిపించాయి.

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ కఠినంగా మారుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. 2014 జూన్ 2 న రాష్ట్ర విభజన జరిగినప్పటినుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలేకపోయిందన్నది వాస్తవం. రాజకీయంగా తీవ్రమైన పోటీ ఉండటంతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు అనేక ఉచిత హామీలు ఇస్తూ వచ్చాయి. - మిగతా3లో






## వంద కోట్ల స్కామ్.. మమత ప్రభుత్వంపై బీజేపీ ఆరోపణ

- టీఎంసీ ప్రభుత్వం రూ.100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సోషల్ మీడియా వేదికగా బీజేపీ ఆరోపణ
- ఈ మేరకు ఎక్స్ లో స్కాంకు సంబంధించి పలు వివరాలు బీజేపీ వెల్లడి
- వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే, అధికార పార్టీ నాయకులు వారికి అందించాల్సిన సాయాన్ని దోచుకున్నారని విమర్శ



## దేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్య ఎక్కడున్నారో తెలియడంలేదు


- వెనెజులా ఉపాధ్యక్షురాలు
- అమెరికా దాడుల తర్వాత అధ్యక్షుడు మదురో ఆచూకీ లేకుండా పోయిన వైనం
- మదురో బతికే ఉన్నారో లేదో చెప్పాలని అమెరికాను డిమాండ్ చేసిన ఉపాధ్యక్షురాలు
- మదురో దంపతులను బంధించి దేశం దాటించామని ట్రంప్ ప్రకటన
- కారకాస్‌లో భారీ పేలుళ్లతో అమెరికా సైనిక ఆపరేషన్
- దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన వెనెజులా ప్రభుత్వం



## అది మినహాయింపు మాత్రమే

- దర్యాప్తు సంస్థలకు గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- దర్యాప్తు ప్రారంభం నుంచే గడువులు విధించడం సరికాదు
- న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే కోర్టుల జోక్యం సమంజసం
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- దర్యాప్తు సంస్థలకు గడువు విధించడం అనేది కోర్టులు విచారణ ముందుగానే చేసే పని కాదు

# 'భోగాపురం'కు తొలి విమానం!



- చివరి ట్రైల్ రన్
- మే నెల నుంచి నిరంతరంగా విమానాలు రాకపోకలు
- ట్రయల్ రన్ ప్రారంభించనున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయనగరం

విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆదివారం తొలి విమానం ఎగరనుంది. ట్రైల్ రన్‌గా వాణిజ్య విమానం దిగనుంది. ఢిల్లీ నుంచి బయలుదేరే ఈఎయిర్ ఇండియా విమానం ఉదయం 11 గంటలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర విమానయాన శాఖ అధికారులతో రానుంది. ఈ చివరి ట్రయల్ రన్ విజయవంతం అయిన తర్వాత, ఈ మే నెల నుండే ఎయిర్‌పోర్ట్ నుంచి రాకపోకలు సాగించేందుకు సిద్ధంగా ఉన్న ఇతర విమానయాన సంస్థలతో మంత్రిత్వ శాఖ చర్చలు జరపనుంది. ఉత్తరాంధ్ర వాసుల కలల ప్రాజెక్టుగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం రూపుదిద్దుకుంటోంది. భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే, విశాఖపట్నం దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఆర్థిక కేంద్రంగా మారుతుంది. 24 గంటల పాటు విమాన సర్వీసులు, అంతర్జాతీయ కనెక్టివిటీ, వేలాది ఉద్యోగాలతో ఉత్తరాంధ్ర దశ తిరగబోతోంది. ముఖ గుర్తింపు ద్వారా పేపర్ లెస్ ఎంట్రీ.10 కంటే ఎక్కువ ఆధునిక ఏరోబ్రిడ్జిల ద్వారా నేరుగా విమాన ప్రవేశం. గంటకు 2,500 మంది ప్రయాణికులను - మిగతా3లో



## బీజేపీకి చెక్.. కాంగ్రెస్ పార్టీతో విజయ్ పొత్తు?

- తాజా సమాచారం ప్రకారం టీవీకే.. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నం
- టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు
- రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని, మత తత్వానికి వ్యతిరేకం
- టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి.. ఏపీ క్యాపిటల్‌గా ఉండేది

- ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారు
- ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిది
- గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారు
- ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదు.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారు

శ్రీకాకుళం

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. శనివారం శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. - మిగతా3లో



# రాయలసీమ జిల్లాలకు మహర్దశ




**తిరుపతి :** దేశంలో రెండు కీలక జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలో నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం, ఒడిశాలో ఔఊ-326 విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ కారిడార్లు ఏపీతో అనుసంధానం కానున్నాయి. ఈ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్ర నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అంటున్నారు.. దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో ఒకటి మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం. మరొకటి ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ. ఈ మెగా ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుందిఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లాల ప్రజలు సోలాపూర్ వెళ్లాలంటే, హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటివని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. దేశంలో 2 కీలకమైన జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. రూ.20,668 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ ప్రాజెక్టును చేపడుతుంది. కేంద్రం ఆమోదించిన ఈ రెండు ప్రాజెక్టుల్లో మహారాష్ట్రలోని నాసిక్-సోలాపూర్-అక్కల్‌కోట్ వరకు రూ.19,142 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ నిర్మాణం ఒకటి కాగా.. ఒడిశాలోని ఔఊ-326 (మోహన-కోరాపుట్)ను రూ.1,526 కోట్లతో విస్తరణ ఈ ప్రాజెక్టులలో ఉన్నాయి. ఈ మెగా ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కూడా అనుసంధానం కానుంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్‌ను.. సోలాపూర్ వద్ద ప్రస్తుతం నిర్మిస్తున్న సోలాపూర్-చెన్నై 4 వరుసల నేషనల్ హైవేతో అనుసంధానిస్తారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ కారిడార్ వల్ల రాయలసీమ జిల్లాల నుంచి మహారాష్ట్రాలోని ముఖ్య పట్టణాలైన ముంబై, పుణే, నాసిక్ నగరాలకు రవాణా సమయం గణనీయంగా తగ్గుతుంది. అలాగే, ఏపీలోని పారిశ్రామిక హబ్‌లైన ఓర్వకల్లు, కొప్పర్తికి సరుకు రవాణా మెరుగుపడుతుంది. సోలాపూర్-చెన్నై రోడ్డు కర్ణాటకలోని కోస్గి, రాయచూరు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాతో పాటుగా ఏపీలోని కర్నూలు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా తమిళనాడులోని చెన్నై పోర్టుకు చేరుకుంటుంది. ఈ రెండు కారిడార్‌లు అనుసంధానమైతే కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌లలో స్థాపించే వివిధ పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకు రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పశ్చిమాది రాష్ట్రాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు కూడా ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. సోలాపూర్-చెన్నై హైవేలో భాగంగా కర్నూలు జిల్లాలోని తుంగభద్ర, హంద్రీ నదులపై భారీ బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ కారిడార్ల ద్వారా.. పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాల అనుసంధానం కానున్నాయి. దీని వల్ల కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌లలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ కారిడార్ల ద్వారా రాయలసీమలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. ప్రస్తుతం కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, అనంతపురం జిల్లా ప్రజలు.. సోలాపూర్ వెళ్లాలంటే.. హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి వస్తోంది. సోలాపూర్-చెన్నై హైవే నిర్మాణం పూర్తయితే కర్నూలు, మహబూబ్‌నగర్, రాయచూరు మీదుగా సోలాపూర్ చేరుకోవచ్చు. దీని వల్ల కర్నూలు నుంచి సోలాపూర్‌కు దాదాపు 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మరోవైపు, ఒడిశాలోని ఔఊ-326 రోడ్డును 206 కి.మీ. మేర విస్తరించడానికి కేంద్రం రూ.1,526 కోట్లు కేటాయించింది. దీని వల్ల మోహన-కోరాపుట్ నుంచి రాయ్‌పూర్-విశాఖపట్నం కారిడార్‌కు అనుసంధానం ఏర్పడుతుంది. దీనివల్ల ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి విశాఖపట్నం పోర్టుకు సరుకు రవాణా వేగంగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు మహారాష్ట్రతో పాటు తెలుగు రాష్ట్రాలకు జీవనాడిలాంటిదని, ఉపాధి అవకాశాలు ఎంతగానో మెరుగుపడతాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

# కాపు నేతలకు గాలం



**కాకినాడ :** ఏపీలో రాజకీయాలు విచిత్రంగా మారుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటినుంచి పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా గెలవాలని భావిస్తోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచి క్యాష్ చేసుకోవాలని చూస్తోంది. సామాజిక వర్గాలను తెరపైకి తెచ్చి మరోసారి విజయం అందుకోవాలని భావిస్తోంది. కానీ అది అంత సులువుగా దక్కేలా లేదు. ఎందుకంటే 2014 నుంచి 2024 వరకు వైసిపి చేపట్టిన ఈ ఫార్ములా ఆ పార్టీకి వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు ఎంత మాత్రం అది సాధ్యమయ్యే అవకాశం లేదు. కుల సమీకరణల ద్వారా రాజకీయం చేస్తామంటే కుదిరే పని కూడా కాదు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను దృష్టిలో పెట్టుకొని కాపు సామాజిక వర్గంపై జగన్మోహన్ రెడ్డి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గతం మాదిరిగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అనే నినాదం పక్కకు వెళ్లిపోయినట్లు సమాచారం. వాస్తవానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంక్ అనేది రెడ్డి సామాజిక వర్గంతో పాటు ఎస్సీ సామాజిక వర్గాలే ఉండేవి. 2014 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలబడడానికి కారణం ఆ రెండు సామాజిక వర్గాలు మాత్రమే. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గ ప్రాబల్యం ఉన్న ప్రాంతం కావడంతో అక్కడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడగలిగింది. ఎస్సీలతో పాటు ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాల్లో గెలవగలిగింది వైయస్సార్ కాంగ్రెస్. అయితే 2019 ఎన్నికల్లో ఆ రెండు సామాజిక వర్గాలు స్టాండ్ అయ్యాయి. ఆపై మిగతా సామాజిక వర్గాలు సహకరించాయి. దీంతో అంతులేని, అద్భుత విజయం సొంతం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ 2024 ఎన్నికలు వచ్చేసరికి బీసీ నామస్మరణ చేశారు జగన్మోహన్ రెడ్డి. ఎలాగూ సంప్రదాయ ఓటు బ్యాంకు ఉంటుందని భావించి అలా చేశారు. కానీ రాజకీయంతో పాటు ఆర్థికంగా ఏమాత్రం సహకారం అందకపోవడంతో రెడ్డి సామాజిక వర్గం మౌనం దాల్చింది. ఎస్సీ సామాజిక వర్గ ఓట్లు చీలిపోయి దారుణ పరాజయం ఎదురైంది. ఇప్పుడు కూడా కుల సమీకరణల ద్వారా రాజకీయాలు చేయాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. పవన్ కళ్యాణ్ వెంట కాపు సామాజిక వర్గం ఉందన్న ఆలోచనతో ముద్రగడ పద్మనాభం, చేగొండి హరి రామ జోగయ్య, వంగవీటి మోహన్ రంగా వంటి కుటుంబాలను ఆకర్షించాలని చూస్తున్నారు. ఇప్పటికే ముద్రగడ ఫ్యామిలీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. చేగొండి హరి రామ జోగయ్య వైసీపీకి అనుకూలంగా పావులు కదుపుతున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశ కిరణ్ ను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పేరు మోసిన కుటుంబాలు వైసీపీలోకి వస్తే చాలదు. క్షేత్రస్థాయిలో కాపు సామాజిక వర్గంలో ఆశలు చిగురించే ప్రయత్నాలు జరగాలి. వారి సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి స్పందించాలి. అంతేతప్ప ప్రముఖుల కుటుంబాలను కాపుల్లో చేర్చితే ఎంత మాత్రం వర్కౌట్ కాదు. 2014లో టిడిపి గెలిచిన తర్వాత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్ ఉద్యమం లేవనెత్తారు. ఆ సమయంలో కాపులు టిడిపి పట్ల ఆగ్రహంతో ఉండేవారు. అలా వారు వైసిపి వైపు వెళ్లారు. కానీ ఆ పోరాటం చేసిన ముద్రగడ పద్మనాభం 2024 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. కానీ ఆ పార్టీని నమ్మలేదు కాపులు. ఇప్పుడు కూడా కాపు ప్రముఖులను నమ్ముకుంటే కంటే.. కాపుల కోసం చేసే ప్రయత్నాలతో పాటు ప్రకటనలు, పోరాటాల వారికి ఆకట్టుకునేలా చేస్తాయి. ఇక తేల్చుకోవాల్సింది జగన్మోహన్

## వల్లభనేని వంశీ మళ్లీ గాయబ్...

**విజయవాడ :** సామాన్యుడికి కేసులు, కోర్టులు అంటే భయం. ఎందుకంటే మంచి భవిష్యత్తు పోతుంది.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ రాజకీయ పార్టీల నేతలకు అలా కాదు. వారికి కేసులు అనేవి కామన్. జైలు జీవితం అనేది సర్వసాధారణం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పరారీ అయినట్లు వార్తలు వస్తున్నాయి.. ఓ కేసు విషయంలో ఆయనకు అరెస్టు తప్పదని ప్రచారం నడుస్తోంది. తన కార్యాలయం వద్ద ఆందోళన చేసిన టిడిపి కార్యకర్త పై దాడి చేశారన్న ఫిర్యాదు పై ఆయనను అరెస్టు చేస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇప్పుడు ఆయనతో పాటు అనుచరులు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అందులో ఎంత నిజం ఉందో చూడాలి. 2019లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు వల్లభనేని వంశీ మోహన్. ఆ సమయంలో ఆయన కేవలం చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడడానికే అన్నట్టు ఉండేవారు. కేవలం దానికోసమే ఆయనను వైసీపీలోకి రప్పించినట్లు అప్పట్లో వ్యవహారం నడిచేది. నోటికి ఎంత వస్తే అంత మాట అనేవారు వల్లభనేని వంశీ మోహన్. ఒకానొక దశలో చంద్రబాబు సతీమణి కోసం కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు లోకేష్. రెడ్ బుక్ లో అందరి పేర్లు రాస్తున్నానని.. తప్పకుండా అందరిపై చర్యలు ఉంటాయని అప్పట్లో హెచ్చరించారు.

## 'భోగాపురం'కు తొలి విమానం!

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించగల సామర్థ్యంతో సోలార్ పవర్ మరియు వర్షపు నీటి రీసైక్లింగ్ ద్వారాల లీడ్ గోల్డెన్ రేటింగ్ లక్ష్యంగా నిర్మాణం సాగుతోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులను నిర్వహించేలా టెర్మినల్ నిర్మిస్తున్నారు. భవిష్యత్తులో దీనిని 1.8 కోట్ల వరకు పెంచే అవకాశం ఉంది. డిసెంబర్ 2025 నాటికి 91.7% పైగా పనులు పూర్తయ్యాయి. జనవరి 4 న విమానాల ట్రయల్ రన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2026 జూన్ లోనే మన్యం వీరుని పేరుతో గగన వీధిలో భోగాపురం గర్జించనుంది. ఈ విమానాశ్రయానికి ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల నుండి అద్భుతమైన రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. విశాఖ నగరం నుండి ఎయిర్‌పోర్ట్ వరకు 76 కిలోమీటర్ల ప్రత్యేక కారిడార్.. ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్ ద్వారా 4555 నిమిషాల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి16 నుండి ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా నేరుగా విమానాశ్రయంలోకి వెళ్లేలా ఫ్లైఓవర్ డిజైన్ చేయించారు. విశాఖ నుండి భీమిలి మీదుగా సముద్ర తీరం వెంబడి 6లేన్ల సుందరమైన రహదారి నిర్మిస్తున్నారు. సుమారు 48 కిలోమీటర్ల బీచ్ ప్రయాణం పర్యాటకులను కూడా ఆహ్లాదపరచనుంది. విజయనగరం నుంచి 25 కిలోమీటర్ల దూరం, 4లేన్ల విస్తరణ ద్వారా 30 నిమిషాల్లో చేరుకునేలా, అదేవిధంగా శ్రీకాకుళం మరియు పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతాల నుండి నేరుగా ఎన్‌హెచ్16 కనెక్టివిటీ ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా నుంచి బొబ్బిలి మీదుగా ఎన్‌హెచ్26 ద్వారా మన్యం ప్రాంతానికి లబ్ధి కలుగుతుంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల ప్రజలు గతంలో విమానం ఎక్కాలంటే 3 నుండి 4 గంటల ముందు బయలుదేరాల్సి వచ్చేది. భోగాపురం అందుబాటులోకి వస్తే ఆ సమయం సగానికి పైగా తగ్గుతుంది. ఈ విమానాశ్రయం వలన దుబాయ్ అబుదాబి వంటి గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున ఈ రూట్లకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. సింగపూర్ మలేషియా తదితర ఆగ్నేయాసియా దేశాలకు వ్యాపార, పర్యాటక సంబంధాలు మెరుగుపడతాయి. రన్‌వే పొడవు ఎక్కువగా ఉండటం వల్ల, భవిష్యత్తులో యూరోప్ మరియు అమెరికా దేశాలకు కూడా కనెక్టింగ్ విమానాలు లేదా నేరుగా విమానాలు నడిపేందుకు వీలవుతుంది. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, ముంబై నగరాలకు విమానాల సంఖ్య మరియు ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది. కొత్తగా అహ్మదాబాద్, పుణె, కోల్‌కతా వంటి నగరాలకు మరిన్ని డైరెక్ట్ ఫ్లైట్స్ అందుబాటులోకి వస్తాయి.

## వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి.. ఏపీ క్యాపిటల్‌గా ఉండేది..

-మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

## ఏపీకి ఆర్థిక కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఆదాయ వనరులు బలపడకపోవడం రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది. విభజన సమయంలోనే ఏపీ భారీ రెవెన్యూ లోటుతో ప్రారంభమైంది. కాగ్ నివేదిక ప్రకారం 2014?15 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 24,194 కోట్ల రూపాయల లోటు నమోదైంది. ఆ తర్వాత ఆదాయాన్ని తెచ్చే హైదరాబాద్ వంటి మహానగరం లేకపోవడంతో లోటు క్రమంగా పెరుగుతూ వచ్చింది. సంవత్సరానికోసారి ఆదాయానికి, ఖర్చులకు మధ్య అంతరం పెరిగి చివరకు సాధారణ పరిపాలనా అవసరాలకే రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రెండో దశ జీఎస్టీ సంస్కరణల పేరుతో ఈ ఏడాది అక్టోబర్ నుంచి కొత్త స్లాబులు అమల్లోకి తీసుకొచ్చింది. మధ్యతరగతి, దిగువ తరగతికి ఊరట కలిగించాలన్న ఉద్దేశంతో అనేక వస్తువులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. దీని వల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఏపీకి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు అప్పుడే వినిపించాయి. కానీ వాస్తవంగా చూస్తే ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. గణాంకాలు పరిశీలిస్తే గత ఏడాది అక్టోబర్‌లో జీఎస్టీ ద్వారా రాష్ట్రానికి 2,777 కోట్ల రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది అదే నెలలో అది స్పష్టంగా తగ్గింది. అలాగే గత ఏడాది నవంబర్ లో 2,827 కోట్ల రూపాయలు వచ్చిన చోట ఈ ఏడాది నవంబర్‌లో కేవలం 2,697 కోట్ల రూపాయలకే పరిమితమైంది. అంటే సుమారు నాలుగు శాతం కంటే ఎక్కువగా ఆదాయం తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి. జీఎస్టీ వల్ల రాష్ట్రాలకు వచ్చిన నష్టాన్ని కేంద్రం ఏదో రూపంలో భర్తీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి ఈ దెబ్బ ఎక్కువగా తగిలిందని విశ్లేషకులు అంటున్నారు. గత పదకొండేళ్లలో పరిశ్రమలు, సేవారంగం పెద్దగా ఆదాయాన్ని తీసుకురాలేకపోయాయి. ఇప్పటికీ వ్యవసాయ రంగంపైనే ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఇదే సమయంలో ప్రభుత్వంపై ఖర్చుల భారం భారీగా పెరిగింది. సామాజిక పెన్షన్లను నాలుగు వేల రూపాయలకు పెంచి సుమారు 65 లక్షల మందికి చెల్లిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాతా సుఖీభవ వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. వీటితో పాటు ఇతర హామీలు కూడా ఉన్నాయి. ఆదాయం తగ్గి, ఖర్చులు పెరగడంతో అప్పులపై ఆధారపడక తప్పడం లేదు. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం కూడా రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. మొత్తం మీద రాష్ట్ర ఆర్థిక స్థితి ఆందోళనకరంగా ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏపీ ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి..

# ఎస్ కే పి కళాశాలలో ప్రారంభమైన డ్రోన్ పైలెట్ మరియు సాయిల్ టెస్టింగ్ సర్టిఫికెట్ కోర్స్






**గుంతకల్లు జనవరి 3 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఈరోజు పీఎం ఉష నిధులతో, కళాశాల కమిషనర్, డా. జి భరత్ గుప్తా ఆదేశాలతో, ఏ రవిశంకర్ శర్మ పిఎం ఉషాకు కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మయ్య అధ్యక్షతన డ్రోన్ పైలెట్ మరియు సాయిల్ టెస్టింగ్ అంశాలపై విద్యార్థినులకు సర్టిఫికెట్ కోర్సును ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అగ్రిస్ ఆగ్రో లిమిటెడ్ వారు డి ఎస్ నాయుడు, జి నరేష్, జి టీ రమేష్, జి శ్రీను, రిసోర్స్ పర్సన్స్ గా విచ్చేసి మాట్లాడు తూ కళాశాల విద్యార్థుల అభివృద్ధి కొరకు ఇలాంటి సర్టిఫికెట్ కోర్సుల్ని చేపట్టడం ఎంతో సంతోషించదగ్గ విషయ మని ఈ అవకాశాన్ని విద్యార్థు లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పీఎం ఉష నిధుల ద్వారా ఈ సర్టిఫికెట్ తో పాటు భవిష్యత్తు లో మరికొన్ని సర్టిఫికెట్ కోర్సులను అందిస్తామని, విద్యార్థుల కు విలువైనటువంటి ఈ కోర్సులను అందిస్తున్న కళాశాల విద్యా డైరెక్టర్ వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వాణిశ్రీ, వాణిజ్య విభాగాధిపతి డా. రాఘవేంద్ర ప్రసాద్, సాయిల్ టెస్టింగ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భీమ లింగయ్య, డి. శివశంకర్, పి శ్రీనివాసులు,అల్తాఫ్, రాజశేఖ ర్, శివప్రసాద్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

## తొలి మహిళా విద్యావేత్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**గుంతకల్లు జనవరి 3 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఎ) లో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి బా పూలే సతీమణి, తొలి మహిళా విద్యావేత్త సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మయ్య అధ్యక్షత వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల విద్యా అభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీ యమని, ఆమె జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మహిళా విద్య, సాధికారత ద్వారా సమాజం లో సమానత్వం సాధ్యమవు తుందని ఆయన అన్నారు. అనంతరం మహిళా సాధికార త విభాగం సమన్వయకర్త బి. వాణి శ్రీ సావిత్రిబాయి పూలే జీవితం, ఆమె చేసిన సామాజిక సేవలు, మహిళల కోసం ఆమె చేసిన పోరాటాల గురించి వివరించారు. నేటి మహిళలు ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలోని మహిళా అధ్యాపకులందరినీ సత్కరిం చారు. కార్యక్రమంలో అధ్యాప కులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఒకవైపు సంక్రాంతి సందర్భంగా కాళ్ళు దువ్వతున్న పందెం కోళ్ళు..!!

# మరోవైపు సర్పంచ్ పదవికి పోటీ పడుతున్న నాయకులు...!!

**జి.కొండూరు:(జనవరి 02,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరం రావు జి.కొండూరు,8688767751):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరులో...ఒకవైపు సంక్రాంతి సంబరాలు మొదలు కాగా, సంక్రాంతి పందెంకు... పందెం కోళ్ళు కాకతో... కాళ్ళు దుస్తున్నాయి.అలాగే పందెం రాయళ్ళు బిరులు సిద్ధం చేస్తూ ఉండగా, మరోవైపు గ్రామంలో, మండలంలో తెలుగుదేశం పార్టీ....వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పలు పదవులను దక్కించుకోవడానికి.. గ్రామస్థాయి నేతలు, మండల స్థాయినేతలు ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతూ... ఉండటం విశేషం...!ఇప్పటికే గ్రామంలో మండలంలో పలువురు నాయకులు నూతన సంవత్సరం... సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని, గ్రామ,గ్రామాన ప్రజలను ఆకట్టుకునేటందుకు రంగురంగుల బ్యానర్లను ఏర్పాటు చేయడంతో పాటు, పలు ప్రార్థన మందిరాల్లో,చర్చిల్లో,పలు దేవాలయాల్లో కేకులు పంపిణీ చేసి అలాగే పలు సేవ కార్యక్రమాలు చేస్తూ... ప్రజలను ఆకట్టుకోవడానికి నాయకులు ప్రయత్నిస్తున్నారని చెప్పడంలో అతియోశక్తి కాదు..!! ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాగైనా గ్రామపంచాయతీని కైవసం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇరు పార్టీలు మంచి పట్టుదలతో ఉన్నాయి.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఈసారి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసేటందుకు వేములకొండ రాంబాబు కుమారుడు,వేములకొండ నవీన్ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.గతంలో వేములకొండ నవీన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ,ప్రభుత్వ ఆదేశాలతో నిర్మాణాలు చేపట్టారు.అలాగే వేములకొండ నవీన్ తండ్రి వేములకొండ రాంబాబు సహకార సొసైటీ చైర్మన్ గా పదవి చేయడంతో పాటు,రైతులకు, గ్రామస్తులకు,మండల ప్రజలకు మంచి నాయకుడిగా గుర్తింపు పొం




దారు.అలాగే రాంబాబు తన కుమారుడు నవీన్ ని జి. కొండూరులో పజ్జూరు కుటుంబంలో వివాహ సంబంధం పెట్టుకొని,ఇటు వేములకొండ,అటు పజ్జూరు కుటుంబాల్లో..... కుటుంబ సంబంధాలు కలిగి ఉన్నాడు.అలాగే నవీన్ బాబాయ్ వేములకొండ తిరుపతిరావు గతంలో మండల ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి ఉన్నాడు. అలాగే ప్రస్తుతం నవీన్,వదిన తిరుపతిరావు సతీమణి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ మండల ఎంపీపీగా ప్రస్తుతం పదవి నిర్వహిస్తున్నారు.అలాగే నవీన్ పెద్ద నాన్న వేములకొండ సాంబయ్య గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా,గ్రామంలో... మండలంలో సాంబయ్య పై ప్రజల్లో మంచి ఆదరణ కలిగిన నాయకుడిగా ,మాస్ లీడర్ గా ప్రజల్లో గుర్తింపు ఉందని చెప్పవచ్చు.ఈ తరుణంలో నవీన్ ని సర్పంచ్ ఎన్నికల్లో ఎదుర్కోవాలంటే తెలుగుదేశం పార్టీలో మంచిగా...అన్ని విధాలుగా ఎదుర్కొనే నాయకుడు అవసరం...!!!ప్రస్తుతం జి.కొండూరు గ్రామ సర్పంచ్ పదవికి తెలుగుదేశం పార్టీలో అనేకమంది పోటీకి సిద్ధపడుతున్నప్పటికీ... ముఖ్యంగా టిడిపి గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) , అలాగే ప్రస్తుతం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ సర్పంచ్




పదవికి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.టిడిపిలో.. ఒక వర్గం పజ్జూరు వెంకటేశ్వరావు (బుల్లి)ని బలపరుస్తూ ఉండగా... మరొక వర్గం పజ్జూరు విజయ్ ని బలపరిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.గ్రామంలో సర్పంచ్ పదవికి టిడిపిలో పజ్జూరు....పజ్జూరు ఒకే ఇంటి పార్టీకి చెందిన నాయకులు పోటీ పడుతుండగా... చివరికి పార్టీ అధిష్టానం ఈ ఇద్దరిలో ఒకరిని దింపుతుందా..?లేక మరొకరికి పోటీకి అవకాశం ఇచ్చి పోటీకి దింపుతుందో..?తెలియాలంటే ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే....!!!అలాగే టిడిపిలో ఈ ఇద్దరు కాక,మరొకరు ఎవరైనా సర్పంచ్ పదవికి పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఏది....ఏమైనా గ్రామంలో తెలుగు దేశం పార్టీ గ్రామపంచాయతీ కైవసం చేసుకోవాలంటే గ్రూపులు విడనాడి అందరూ కలిసికట్టుగా ఉంటే...ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఒక్క అర్జీ..స్పందించిన ఎమ్మెల్యే..కదిలిన యంత్రాంగం

### ప్రజా దర్బారు వేదికగా గ్రామస్తుల విద్యుత్ సమస్యకు దారి



**ఎటపాక,జనవరి 03 (ప్రజాజ్యోతి) :** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బురుగువాయి గ్రామం,తండా తునికీగుట్ట గ్రామాలలో గత అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ' లో వోల్టేజ్ విద్యుత్ సమస్యతో ' ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కణితి మధు,గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్ గత శుక్రవారం రంపచోడవరంలో నిర్వహించిన ప్రజా దర్బారు కార్యక్రమంలో 'లోవోల్టేజ్' సమస్యపై స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ కి అర్జీ సమర్పించారు.అర్జీ స్వీకరించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి భాస్కర్ తక్షణమే స్పందించి సంబంధిత ఎటపాక మండల విద్యుత్ అధికారులకు సమస్యపై సమాచారం అందజేశారు.దీని ఫలితంగా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి శనివారం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో గ్రామాలను సందర్శించి పరిశీలనలు చేపట్టారు.సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కణితి మధు, ఉండేటి రమేష్,బాదావత్ స్వామి,సవలం శ్రీను, గ్రామస్తులు,విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెంలో అన్నసంతర్పణ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే వసంత...!!





**జి.కొండూరు:(జనవరి 03,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వర రావు జి.కొండూరు,8688767751):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మొక్కుకున్న తెదేపా నేతలు రెడ్డిగూడెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన అన్నసంతర్పణ కార్య క్రమం పాల్గొన్నారు.ఈ సందర్భంగా నే నాయకులు మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట కృష్ణ ప్రసాదు ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భం గానే కుదప గ్రామస్తులు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు ఘనంగా స్వాగతించారు. అందరూసంతోషం గాఉండాలనిఆ కాంక్షించారుకార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం



**డోన్ ప్రజా జ్యోతి :** మండలంలోని గుండాల గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో భాగంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని రైతు సంక్షేమంపై కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ ఫోటోతో ముద్రించబడిన పాత పాసుపుస్తకాల్లో అనేక సాంకేతిక లోపాలు ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటన్నింటినీ సరిదిద్దుతూ ఇప్పుడు పూర్తిగా పారదర్శకమైన విధానంలో నూతన పాసుపుస్తకాలను రూపొందించామని చెప్పారు.ఈ నూతన పట్టాదారు పాసుపుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ (QR Code) మాత్రమే ఉంచడం ద్వారా ఎలాంటి రాజకీయ చిహ్నాలు లేకుండా రూపొందించామని, వెబ్ ల్యాండ్ డేటాతో అనుసంధానం చేయడం వల్ల భూమి వివరాలపై సంపూర? నమ్మకాన్ని రైతులకు కల్పించనున్నాయని పేర్కొన్నారు.రీ-సర్వే పూర్తయిన రాష్ట్రవ్యాప్తంగా 6,688 గ్రామాల్లోని సుమారు 21.80 లక్షల మంది రైతులకు ఈ పాసుపుస్తకాలను స్థానిక గ్రామ సభల ద్వారా రెవెన్యూ సిబ్బంది అందజేయనున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం పర్యవేక్షణతో, నిబంధనలకు అనుగుణంగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.రైతుల భూమి హక్కులను కాపాడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి మరిన్ని సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు టాటా చెప్పండి..జీవితానికి బాటలు వేసుకోండి!

### "మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గుర్తించి యువత మేల్కోవాలి"

### ఎటపాక సీఐ కన్నపరాజు,ఎస్సై అప్పలరాజు

### ఎటపాకలో అట్టహాసంగా 'యాంటీ డ్రగ్స్' ర్యాలీ





**ఎటపాక,జనవరి 03 (ప్రజాజ్యోతి):** నేటి సమాజంలో యువత మాదకద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఎం. కన్నపరాజు,ఎస్సై జి.అప్పలరాజు పిలుపునిచ్చారు.శనివారం ఎటపాక పోలీసు స్టేషన్ నుండి ఎటపాక సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ యం.కన్నపరాజు మరియు ఎస్సై జి.అప్పలరాజు మాట్లాడుతూ..నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సంతోషంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని,తద్వారా తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు."డ్రగ్స్‌కు టాటా చెప్పండి, జీవితానికి బాటలు వేసుకోండి..మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను గుర్తించి యువత మేల్కోవాలి." అని వారు ఆంకాం క్షించారు.' ర్యాలీలో విద్యార్థుల ఉత్సాహం' ఈ అవగాహన ర్యాలీలో వై.టి.సి విద్యార్థినీ విద్యార్థులు,కస్తూర్బా గాంధీ బాలి కల విద్యాలయ విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 'డ్రగ్స్ వద్దు - బంగారు భవిష్యత్తు ముద్దు' అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సహస్రకారం అస్తమయం.



**కాట్రేనికోన ప్రజాజ్యోతి రిపోర్టర్:3 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన గ్రామానికి చెందిన మాజీ ప్రధానోపాధ్యాయుడు ఎం సహస్ర కారం (85) గారు శనివారం ఉదయం మరణించారు.అయన కు భార్య, కుమారుడు, కుమార్తె , ఉన్నారు. కందికుప్ప హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయుని గా పనిచేసారు పని తీరులో అందరికి అయన ఆదర్శం గా ఉన్నారని చెప్పవచ్చు. మండలం లో విద్యకు అయన కృషి చేశారు అయన మృతి కి సంతా ప సూచికం గా స్థానిక సిద్ధార్ధ డిగ్రీ కళాశాల కు సెలవు ప్రకటించారు. అయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు

# జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాచలం క్రీడాకారుడు ఎంపిక

సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన డివి.శంకరరావుకు అరుదైన ఘనత



**ఎటపాక,జనవరి 03 (ప్రజాజ్యోతి):** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్‌కు చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డివి.శంకరరావుకు జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైనట్లు సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి.రామిరెడ్డి తెలిపారు.హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్‌లో శంకరరావు పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు.ఇటీవల ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో శంకరరావు బంగారు పతకం సాధించి,జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.ఇప్పటికే ఆయన కేరళలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నాలుగు బంగారు పతకాలు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని కోచ్ రామిరెడ్డి వివరించారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శంకరరావును తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు వి.మల్లేష్,జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి,పట్టణంలోని పలు క్రీడా సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు,రాజకీయ నాయకులు,గ్రీన్ భద్రాద్రి సభ్యులు, శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు,సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు ఘనంగా అభినందించారు.

## రోడ్లపై పశువుల్ని వదిలితే గోశాలలకు తరలింపు :

కమిషనర్ వర్మ



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి రిపోర్టర్ జనవరి 3:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం. సుప్రీంకోర్టు సుమోటో డబ్ల్యూ.పి ( సివిల్) నెంబర్ 05 /2025 వారి ఆదేశాలు మేరకు,(cmda) కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులు అనుసరించి బహిరంగ ప్రదేశాల్లో అనగా కళాశాలలు, స్కూల్స్, రోడ్లపై తిరిగే పశువులను, పందులను పట్టించి ఊరికి దూరంగా వదిలివేయడం జరుగుతుందని, లేదా గోసాలలకు తరలిస్తామని ముమ్మిడివరం నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ పి.రవివర్మ పేర్కొన్నారు. సదరు యజమానులు వాటిని రోడ్లపై తిరగకుండా చూసుకోవాలని, ఒకవేళ పట్టుబడితే మరలా వెనకకు తీసుకొచ్చే అవకాశం లేనందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ పి రవివర్మ విజ్ఞప్తి చేశారు.

# కన్నాయిగూడెం,పిచుకలపాడు పంచాయతీల్లో నూతన బోర్లు

త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపిన జనసేన నాయకులు



**ఎటపాక,జనవరి 03 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా,ఎటపాక మండలంలోని కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తాళ్లగూడెం గ్రామం,అలాగే పిచుకలపాడు పంచాయతీకి చెందిన ఫెర్గషన్‌పేట గ్రామాల్లో తీవ్ర త్రాగునీటి సమస్య నెలకొంది.ఈ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జనసేన పార్టీ నాయకుల దృష్టికి విషయాన్ని తీసుకువచ్చారు.గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించిన జనసేన పార్టీ నాయకులు వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి నీటి సమస్యను తీసుకెళ్లగా, రెండు గ్రామాల్లో నూతన బోర్లను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో త్రాగునీటి కొరత నుంచి ఉపశమనం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు గోవిందు వెంకట్, దాసిపెల్లి శంకర్,తోట నాగేశ్వరరావు,తోట కొండ,తోట సుబ్బయ్య, పిచుకలపాడు సర్పంచ్ బడవత్ రాంబాబు, సోడే ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు సోడే రాజు, కోర్సా నరేష్, కుంజ రామయ్య, కుంజ వీరభద్రం, కోర్సా బాలరాజు తదితరులు హాజరయ్యారు.గ్రామాల్లో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు ఈ సందరరేగా తెలిపారు.

# జాతీయస్థాయి "వాలీబాల్" టోర్నమెంట్స్ విజయవంతం చేద్దాం


కడప జిల్లా డిఆర్‌ఓ విశ్వేశ్వర్ నాయుడు






**జమ్మలమడుగు (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్) :** అండర్ 14 జాతీయస్థాయి బాలికల వాలీబాల్ పోటీలను విజయ వంతం చేసి కడప జిల్లాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని, కడప జిల్లా డిఆర్‌ఓ విశ్వేశ్వర్ నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ గర్ల్స్( వారాహి రిసార్ట్స్ ) నందు ఎంపిక చేసిన హెడ్మాస్టర్స్ మరియు , ఫిజికల్ డైరెక్టర్లకు పిఈటి లకు, శనివారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి అండర్ 14 నేషనల్ గర్ల్స్ వాలీబాల్ టోర్నమెం ట్స్ జమ్మలమడుగులో ఈనెల 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో జరుగుతాయని,ఈ టోర్నమెంట్స్ కు అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఉన్నత స్థాయి అధికారులు, మంత్రులు విచ్చేస్తారన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే గర్ల్స్ వాలీబాల్ పోటీలు విజయ వంతం చేయవలసిన బాధ్యత మనందరి బుజస్కం ధాలపై ఉందని ,ఈ గేమ్స్ కు విశిష్ట ప్రాముఖ్యత ఉందని తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ వాలీబాల్ పోటీలు జమ్మలమడుగు పట్టణంలో నిర్వహించడం మన అదృష్టమని, ఆంధ్రప్రదేశ్ నుండి మనమంతా సమిష్టిగా బాగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. అన్ని డిపార్ట్మెంట్ల సహకారంతో ఈ పోటీలు విజయవంతం చేయవలసిన బాధ్యత మన బుజస్కందాలపై ఉందన్నారు. ఫుడ్ కమిటీస్ తో సహా అన్ని కమిటీలు సక్రమంగా ఏర్పాటు చేసుకొని మంచి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. బాలికలకు పటిష్ట వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, వారికి ఒక లేడీ టీచర్ నిరంతర పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి బాలికలు ఈ పోటీలకు వస్తున్నారు కాబట్టి, వారిని అత్యంత జాగ్రత్తగా సంరక్షించవలసిన బాధ్యత మన అందరి భుజస్కందాలపై ఉందన్నారు. బాలికల సంరక్షణ బాధ్యతలు పటిష్టంగా చేపట్టాలని సూచించారు. వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.తిరిగి బాలికలు వారి రాష్ట్రాలకు క్షేమంగా చేరేవరకు బాధ్యత పి.డీ లు, సంబంధిత అధికారులదేనని అన్నారు. కేటాయించిన పనిని ఆయా పి.డి.లు సక్రమంగా చిత్తశుద్ధితో నెరవేర్చాలన్నారు. డ్యూటీ సక్రమంగా నిర్వర్తించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. మనమంతా. సమైక్యంగా నేషనల్ టోర్నమెంట్ లను విజయవంతం చేయాలని విశ్వేశ్వర్ నాయుడు పిలుపు ఇచ్చారు. ఏ విధమైన అవకతవకలు లేకుండా పారదర్శకంగా జాతీయస్థాయి గేమ్స్ నిర్వహించి కడప జిల్లా ప్రతిష్టను, ఖ్యాతిని నిలబెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ జి భానుమూర్తి రాజు, DSDO గౌస్ బాషా, జిల్లా SGFసెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఏపీపీఈటి అసోసియేషన్ సెక్రటరీ ప్రవీణ్ కిరణ్, హెడ్మాస్టర్ బసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, , కడప జిల్లాలోని పీ.డీలు, పీఈటీలు, పాల్గొన్నారు.

# శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయంలో టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు...!








**వరికుంటపాడు జనవరి 3(ప్రజా జ్యోతి న్యూస్) :** వరికుంటపాడు మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయంలో శనివారం పౌర?మి సందరరేగా తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శలువతో టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, క్లస్టర్ ఇంచార్జ్ పోకా మహేష్, తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజేంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, నాయకులు ఆరికొండ వెంకటరత్నం, వెంగళరావు, వీఆర్వో సంధిరెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ఘన స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా కూటమి ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు సజావుగా సాగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆ అంకాలమ్మ తల్లిని ప్రార్థించామన్నారు. అదేవిధంగా వర్షాలు సకాలంలో పడి రైతులు పాడి పంటలతో సుఖశాంతులతో తులతూగాలని ఆ తల్లిని కోరమని వారు తెలిపారు.

# శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ విరాళం



**ఐ పోలవరం ప్రజాజ్యోతి రిపోర్టర్ జనవరి :3 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ పోలవరం మండలం మురమళ్ళ నిత్యకల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్ కి శనివారంభక్తుడు విరాళం అందించారు. మురమళ్లకి చెందిన శ్రీ పోతుల వెంకాజీ రావు, శ్రీమతి మంగమణి దంపతులు రు 10,116శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ కి అందజేశారు. ఈసందరరేగా దాత కు అర్చకులు ప్రత్యేక దర్శనం అందించారు. శేష వస్త్రం, స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. దాతను చైర్మన్ శ్రీ దాట్ల రామకృష?ం రాజు, సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వి సత్యనారాయణ అభినందించారు.నిత్యం స్వామి వారి ఆలయంలో రాత్రి కల్యాణానికి విచ్చేసే భక్తులకు శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్ ద్వారా నిత్యాన్నదాన పథకాన్ని దేవస్థానం ఏర్పాటు చేసింది. ప్రతిరోజూ వందల మంది భక్తులు నిత్యాన్నదానంలో పాల్గొంటూఉంటారు. ఈ సందరరేగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ స్వామి వారికి సమర్పించే కానుకలు, మొక్కుబడులు, అలాగే నిత్యాన్నదాన విరాళాలు ఆన్లైన్ ద్వారా చెల్లించే అవకాశం ఉందని దేవాదాయశాఖ అధి కారిక వెబ్సైట్ www. sri veeres war asw amy temple.com ap tem ple.ap.gov.in% ద్వారా స్వామి వారి ఆలయాన్ని ఎంపి క చేసుకోవాలనిసూచించా రు. Follow the Sri Ve ereswara Swamy Tem ple, Muramalla chan nel on WhatsApp: htt ps:// whatsapp. co m/ channel/ 0029V aele39KwqSPVGDFDG1E నిత్య, మాస, వార్షిక, అన్నదాన విరాళాలు కొరకు aptemp les.ap.gov.in , www. sriveeres waras wamy temple.comశ్రీ వీరేశ్వర స్వామి దేవస్థానంమురమళ్ల 533219ఐ.పోలవరం మండలం, డా బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ 08856 278136 & 9490111136.

# ప్రభుత్వ రాజముద్రతో ఉన్న రైతుల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసినా ఎమ్మెల్యే బివి





**గోనెగండ్ల జనవరి 03(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కున్నూరు గ్రామంలో రాజముద్ర పాసుపుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవి. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో జగన్ బొమ్మతో భూమి హక్కు పత్రాలు, సర్వే రాళ్ళు ఉండటం, రీ సర్వే కూడా తప్పుల తడకగా ఉండటంతో రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వస్తే రీ సర్వే తప్పులను సరిదిద్ది ప్రభుత్వ రాజముద్రతో పట్టా దారు పాసుపుస్తకాలను ఇస్తామన్న చంద్రబాబు నాయుడు హామీని ఇప్పుడు నెరవేరుస్తూ పాసుపుస్తకాలను ఎమ్మిగనూరు శాసన సభ్యులు బివి జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు.అలాగే రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దారు, అధి కారులు ఏఎంసీ చైర్మన్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న ఉప్పర శివాని ఎమ్మెల్యే బీవీ ప్రశంసలు



**ఎమ్మిగనూర్ జనవరి 03 (ప్రజా జ్యోతి ):** ప్రధాన మంత్రి బాల పురస్కార్ అవార్డును భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న చి. ఉప్పర శివాని ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయి క్రీడల్లో జావెలిన్ త్రో మరియు షాట్‌పుట్ విభాగాల్లో స్వర? పతకాలు సాధించిన శివానిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.శివాని ఒక దివ్యాంగురాలైనా, పట్టుదలతో కష్టపడి విజయాలు సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే ప్రశంసించారు. నవోదయ విద్యాలయం, బనవాసిలో 10వ తరగతి పూర్తి చేసిన శివానీ ప్రతిభను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ తన శు భాకాంక్షలు తెలిపారు.

## హౌసింగ్ శాఖ కార్యక్రమాలపై ఎంపీడీవో శ్రీనివాసులు గారు సమీక్ష




**ఉదయగిరి జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):** ఉదయగిరి మండలంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో హౌసింగ్ శాఖ కార్యక్రమాలపై మరియు పనులపై ఎంపీడీవో గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఆప్షన్ త్రీ కాంట్రాక్టర్ తమ్మిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు. థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ టీం వారు 141 గృహ నిర్మాణాలు వెరిఫై చేసి 40 ఇళ్లకు గాను నిర్మాణం సరిలేదని 40 కూడా క్వాలిటీ సరిగా లేవన్నారు. అవన్నీ కూడా ఈ వారం రోజులలో రెక్టిఫై చేసి పని ప్రారంభించాలని గుత్తేదారుకు సూచించారు. ఉగాదికు 5 లక్షల గృహప్రవేశాలకు రాష్ట్ర ప్రభుత్వం నిర?యం తీసుకున్నందున దానికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ లందరికీ టార్గెట్లు ఇచ్చి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ ఈ పీరాన్, వర్క్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

## విద్యార్థులతో టీచర్ అసభ్యకర ప్రవర్తన




**కొండాపుర(ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్)...** కొండాపురం మండలం బుక్కపట్నం ఎంపీపీ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్.వి రామకృష్ణయ్య విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని డిఇఓకు ఫిర్యాదు చేశారు. ఎంఈవోలు ఓబులేసు, రామయ్య విద్యార్థినీలతో విచారణ జరపగా ఆ విచారణలో అది నిజమని తేలింది. ఉపాధ్యాయుడు రామకృషను డీఈవో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్లు ఎంఈఓలు ఓబులేసు,రామయ్య,శనివారం తెలిపారు.

## నాదేండ్ల బ్రహ్మం చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేషన్ డైరెక్టర్లు



**జి.కొండూరు:(జనవరి 03,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు,8688767751):** తాడేపల్లి ఎస్.ఆర్ కన్వెన్షన్ నందు జరిగిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని, రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ పాల్గొని కార్పొరేషన్ చైర్మన్ నాదేండ్ల బ్రహ్మం చౌదరి, డైరెక్టర్లు అడుసుమిల్లి శ్రీనివాసరావు, సజ్జా అజయ్ లను శాలువాతో సత్కరించి అభినందించారు, ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఐటిడిపి కార్యనిర్వహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం





**రైతుల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించేందుకే ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నాం**

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

ఏఎస్ పేటలో పండుగ వాతావరణంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశాం..

గత ప్రభుత్వం జగన్ ఫొటోలతో పట్టాదారు పాసుపుస్తకాలను ఇచ్చి రైతులను దగా చేసింది.

గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు దొంగనోటుతో సమానం.

ప్రభుత్వ రాజముద్ర, క్యూర్ కోడ్‌తో నూతన పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టాం..

రైతుల ప్రయోజనాలు, ఆస్తులకు భద్రత కల్పించేందుకు మీ భూమి...మీ హక్కు

2026 డిసెంబర్ చివరి నాటికి రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు జనవరి 3, ప్రజా జ్యోతి న్యూస్ :** రైతును రాజుగా చూడాలనే దృఢ సంకల్పంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. శనివారం ఉదయం ఏఎస్‌పేట మండలం హసనాపురం గ్రామంలో రైతుల ఆనందోత్సాహాల నడుమ ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులతో కలిసి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రైతుల ఇంటి వద్దకే వెళ్లి పట్టాలను పంపిణీ చేశారు. ఈ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, "మీ భూమి మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతులకు సంపూర? భూ యాజమాన్య హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ వంటి ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, గత ప్రభుత్వం గత ముఖ్య మంత్రి ఫోటోలతో ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకాలను రద్దు చేసి, ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. అధికారం చేపట్టిన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రైతులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం కోటి మంది రైతుల భూములకు వారి హక్కులు లేకుండా చేసే విధంగా పనికిరాని పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించేందుకు ప్రయత్నిం చిందని, ఎన్నికలకు మూడు నెలల ముందే ఈ దుర్మార్గపు ఆలోచనతో 35 లక్షల రైతుల పాస్ పుస్తకాలను మార్చేశారని విమర్శించారు.దొంగ నోటు లాంటి పాత పాస్ పుస్తకాల స్థానంలో ప్రభుత్వ రాజ ముద్రతో ముద్రించిన నూతన పట్టా దారు పాస్ పుస్తకాలను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర మొత్తం మీద 7200 గ్రామాల్లో గత ప్ర భుత్వం 23 లక్షల పట్టాలు పంపిణీ చేసిందని, మరో 12 లక్షల పట్టాలను తెలిపారు.నెల్లూరు జిల్లాలోని 235 గ్రామాల్లో 1.05 లక్షల మ ందికి పైగా రైతులకు గత ప్రభుత్వం జగన్ ఫోటోతో కూడిన పాస్ పుస్తకాలను పంపిణీ చేసిందని, ఆత్మకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 13 గ్రామాల్లో 5,486 పట్టాలను అందించారని తెలిపారు. వాటి స్థానంలో నేడు ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నూతన పాస్ పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రతి నెల 1 నుంచి 7వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ప్రతి నెల 9వ తేదీన ఏదో ఒక గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా హాజరై పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తారని మంత్రి తెలి పారు.పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఎలాంటి చిన్న తప్పు ఉన్నా వెంటనే సరిదిద్దుతామని హామీ ఇచ్చారు. "రైతుకు అన్నం పెట్టే భూమికి రైతును రాజుగా చేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు.రీ-సర్వే పేరుతో గత ప్రభుత్వం భూముల సర్వేలో కూడా హద్దురాళ్లపై జగన్ ఫోటోలు ముద్రిం చి రూ.650 కోట్ల ప్రజాధనాన్ని దుర్విని యోగం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఒక్కొక్కటిగా సరిచేస్తూ సుపరిపాలన కొనసాగిస్తున్నట్లు చెప్పారు. 2026 డిసెంబర్ చివరి నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు, రైతులకు అండగా నిలుస్తామని మం త్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, తహశీల్దార్ అనిల్‌కుమార్, స్థానిక నాయకులు రమేష్‌నాయుడు, సుధాకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, గిరినాయుడు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రూఅప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశాం

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల ట్రూప్‌అప్ చార్జీలను వసూలు చేసింది

ఇక నుంచి ట్రూఅప్ చార్జీల భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుంది

రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.4497 కోట్ల ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది

తిరుపతి రీజియన్ పరిధిలో 1551.69 కోట్ల మేర ప్రజలకు లబ్ధి

విద్యుత్‌చార్జీలను కూడా తగ్గించే ఆలోచన చేస్తున్నాం

పెట్టుబడుల విషయంలో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి


**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్ జనవరి 3, ప్రజా జ్యోతి:** గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ప్రజలపై భారం మోపిన విద్యుత్ ట్రూఅప్ చార్జీలను ఈ సంవత్సరం నుంచి తమ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో మంత్రి పాత్రికేయుల తో మాట్లాడుతూ గత ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ప్రజ లపై విద్యుత్ చార్జీలతో పాటు ట్రూఅప్‌చార్జీల భారం మో పిం దన్నారు. గత ఐదేళ్లలో సుమారు 32,166 వేల కోట్లను ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల నుంచి వసూలు చేసిం దన్నారు. ఇక నుంచి ట్రూప్ చార్జీలను ప్రజల నుంచి వసూ లు చేయ కుండా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఒక సంవ త్సరానికి మొత్తం రూ.4497 కోట్లను ప్రభుత్వం భరిస్తూ ప్రజల నుంచి వసూలు చేయకుండా రద్దు చేస్తున్నట్లు చెప్పా రు. విద్యుత్‌శాఖ తిరుపతి రీజియన్ పరిధిలో 1551.69 కోట్ల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఇంత మంచి నిరయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబా బు నాయు డు, కూటమి ప్రభుత్వానికి మంత్రి ప్రత్యేక ధన్యవా దా లు తెలిపారు. అలాగే గత ప్రభుత్వం విద్యుత్‌చార్జీలను పెం చుకుంటూ పోతే తమ ప్రభుత్వం ఈ ఏడాదిలో కనీసం యూనిట్‌కు 40పైసలు తగ్గించాలనే ఆలోచన చేస్తుందన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను తక్కువ ధరలకు అందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.



**పెట్టుబడుల విషయంలో దేశంలోనే అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్**

దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే పారిశ్రామిక రంగంలో పెట్టుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయం తాము ప్రకటించుకున్నది కాదనీ, దేశంలోనే పేరెన్నిక గల బ్యాంక్ ఆఫ్ బరోడా తమ సర్వేలో వెల్లడిరచినట్లు చెప్పారు. తమ ప్రభుత్వ 9నెలల కాలంలోనే 25.3 శాతం పెట్టుబడుల శాతం పెరిగినట్లు ఆ నివేదికలో పేర్కొన్నట్లు చెప్పారు. పెద్దఎత్తున పరిశ్రమల ఏర్పాటు, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో సుపరిపాలనతో రామరాజ్య స్థాపనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం పునరుద్ఘాటించారు.

# మహిళా లోకానికి వన్నె తెచ్చిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే





**అనంతసాగరం జనవరి 03,ప్రజా జ్యోతి న్యూస్:** సమాజంలో అసమాన తల మీద అలుపెరుగని పోరాటం చేసి స్త్రీ విద్య, హక్కుల కోసం విశేష కృషిచేసిన శ్రీమతి సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని అనంత సాగరం ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. ఈశ్వరమ్మ, సాగరం గ్రంథాలయాధికారి డి. నారాయణరావు పేర్కొన్నారు పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి 194 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సావిత్రిబాయి జీవిత విశేషాలు ఆనాటి సమాజంలో ఆమె ఎదుర్కొన్న అవమానాలు స్త్రీ విద్య కై ఆమె చేసిన కృషి, సేవలను కొనియాడారు. ఈ సందరరేగా పాఠశాల హెచ్ఎం ఈశ్వరమ్మ ను శాలువాతో సత్కరించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు బిస్కెట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్లా బక్షు, ఆర్ కృషయ్య గౌస్ బాషా సబీనా అంగన్వాడి వర్కర్ సల్మా గ్రామ మహిళలు పాల్గొన్నారు..

# హిందూ ధర్మ రక్షణ మన అందరి బాధ్యత. సత్యానందగిరి స్వామి పిలుపు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి రిపోర్టార్ జనవరి 3:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం సిర్ర యానం గ్రామంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగినది ఈ సమ్మేళనంలో విశిష్ట అతిథిగా పేరవరం శ్రీ సద్గురు శ్రీక ృష ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సత్యానందగిరి స్వామీజీ వారు ధర్మాన్ని ఆచరిస్తూ ధర్మాన్ని రక్షించినప్పుడే మనమందరము సురక్షితంగా ఉంటాము మన దేశం బాగుంటుంది దేశ సరిహద్దుల్లో జవానులు దేశాన్ని రక్షిస్తుంటే మనం ఈ ధర్మాన్ని రక్షించుకోవాలి అప్పుడే దేశం సురక్షితంగా ఉంటుంది తీర ప్రాంతాలలో అన్యమతస్తులు మతమార్పిడికి ఎక్కువ ప్రయత్నాలు చేస్తున్నారు వారిని అడ్డుకొని మన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు ముమ్మిడివరం సంఘచాలక్ పి.క ృష?మరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి భూమిని కాపాడుకోవాలి అన్నారు సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ కనకారావు మాట్లాడుతూ కుటుంబ విలువలు కాపాడుకుంటూ మన పిల్లలకు సంస్క ృతి సాంప్రదాయాలు అలవరుస్తూ చదువుతోపాటు భగవద్గీత రామాయణం మొదలగు గ్రంథాలను చదవడం వారికి అలవాటు చేయాలన్నారు సమాజంలో సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా గతంలో దేవాలయాలు నిర్మించి దేవాలయ కేంద్రముగా అనేక ధార్మిక కార్యక్రమాలు చేస్తూ అందరిని మమేకం చేయడం జరుగుతుందన్నారు సంస్థ నిర్మించిన దేవాలయ కేంద్రముగా బాల వికాస్ కేంద్రాలను ప్రారంభించి పిల్లలకు చదువుతోపాటు సంస్కారాలు ఆచారాలు ఆధ్యాత్మిక విషయాలను వారికి అలవాటు చేయడం జరుగుతుందన్నారు బాల వికాస్ విద్యార్థులు నిర్వహించిన న ృత్య ప్రదర్శన అదుతంగా ఉందని ఆధ్యాత్మిక సేవకులు గ్రంధి నానాజీ అన్నారు గ్రామ సర్పంచ్ ఓలేటి మంగాదేవి నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుమూల తీర ప్రాంత గ్రామాలకు కూడా స్వామీజీని తీసుకొచ్చి హిందుత్వం గురించి చక్కగా తెలియజేసిన స్వామీజీకి ఆర్ఎస్ఎస్ వారికి మరియు ఎస్ ఎస్ ఎఫ్ ధార్మిక సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగాని నరసింహా మూర్తి గ్రామ పెద్దలు అంగాన్ని కామేశ్వరరావు పాలపు నాగేశ్వరరావు తాడి మహేష్ అర్ధాన్ని సత్యం అంకాని శ్రీను సంఘాని అన్నవరం కోలామీరయ్య మల్లాడి మహాలక్ష్మి పాలెపు ధనలక్ష్మిపతిరావు ప్రసంగి వెంకట్రావు పాలెపుశ్రీరాములు, క ృష సంఘాన్ని ధన కుమారి కాలాడి దేవి కర్రి సత్యవతి పాలెపు లక్ష్మీనారాయణ అంగాని రామలక్ష్మి నాగిడి మంగాదేవి ఏలూరి రాంబాబు మట్ట సూరిబాబు గుత్తుల భైరవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు చేజర్ల మండలంలో మంత్రి ఆనం పర్యటన.



**ఆత్మకూరు ఆర్.సి ఇంచార్జ్, జనవరి 01,ప్రజా జ్యోతి:**చేజర్ల మండలంలోని పెరుమళ్ళపాడు గ్రామంలో నేడు ఉదయం 10 గంటలకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా మీ భూమి మీ హక్కు ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ బుక్ పంపిణీ కార్యక్రమం జరుగును.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజక వర్గం సీనియర్ టిడిపి నాయకులు, కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు మరియు ఆర్డీవో పాల్గొంటారు.కావున చేజర్ల మండలంలోని కూటమి నాయకులు, తెలుగు దేశం,బిజెపి,జనసేన నాయకులు మరియు రైతులు హాజరుకావాలని ఈ సందర్బంగామండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్ నేడోక ప్రకటనలో తెలిపారు..

# రైతు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వం ధ్యేయం

ఎమ్మెల్యే: కోట్లజయసూర్య ప్రకాష్ రెడ్డి




**ప్యాపిలి జనవరి 03 ప్రజాజ్యోతి:** రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్యాపిలి పట్టణంలోని షాదీఖానాలో ఎన్ సి సి ఎఫ్ ఆధ్వర్యంలో ఏపీ మార్క్ఫెడ్ నిర్వహించిన కందుల కొనుగోలు సేకరణ కార్యక్రమానికి డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోట్ల హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రైతులు పండించిన కంది పంటకు క్వింటానికి 8 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అందుకుగాను మునగాల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, మధ్యవర్తుల దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తులను వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్ఫెడ్ డి ఎం హరినాథ్ రెడ్డి, ఏడిఏ సునీత, ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, డీటీ కిషోర్ కుమార్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేణుక లావణ్య, టి శ్రీనివాసులు, రాజా నారాయణ మూర్తి,ఖాజాపీర్, టిడిపి మండల అధ్యక్షుడు సుదర్శన్, లక్ష్మీనారాయణ, రామ్మోహన్, నాగేంద్ర,ప్రసాద్ రెడ్డి, రాంబాబు, డీసీఎంఎస్ మేనేజర్ శరణ్య, మహేష్,ఏ ఓ రాజేష్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ఎస్ కె వలి, దస్తగిరి, శివ, ప్రసాద్, సుంకన్న, , రవి, నారాయణ, కదిరిప్ప, పుల్లారెడ్డి, పరమేష్, రామకృష్ణ, కలచట్ల ప్రసాద్, వెంకట్ రెడ్డి, విశ్వనాథ్ యాదవ్, భీమన్న, ఆంజనేయులు, నాగరాజు, జలదుర్గం శ్రీకాంత్ నాయుడు,చల్లా వీర,రమేష్, వెంకటేష్,గుండాల చంద్రశేఖర్, కాంతారావు, చంద్ర,దామోదర్ నాయుడు, కె సి మద్దిలేటి, పాల్గొన్నారు.

# గ్రామాలలో ఉచితంగా వైద్య పరీక్షలు




**ప్యాపిలి జనవరి 03 ప్రజాజ్యోతి:**°బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా ప్యాపిలి వైద్యాధికారి అధ్యక్షతన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రాఘవేంద్ర గౌడు, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కరీముల్లా అధ్యర్యంలో టీ బీ అలెర్ట్ ఇండియా ఎన్ జి ఓ వారి ద్వారా దగ్గు, కళ్ల లో రక్తం పడడం ఆయాసం, జ్వరం,బరువు తగ్గడం రెండు వారాలకు మించి ఉన్నవాళ్ళకు,దీర్ఘకాలిక వ్యాధి ఉన్న వారికి మొబైల్ ఎక్సరే క్యాంపు ద్వారా మెట్టుపల్లి, ఏనుమద్రి గ్రామాలలో చాతి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగింది. ఏనుగుమర్రి 39, గాను 10 మందిని అనుమానిత క్షయవ్యాధి గా మెట్టుపల్లి లో 40గాను 13 అనుమానిత క్షయ వ్యాధి గా గుర్తించడం జరిగింది. వీరికి గల్ల పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయితే 6 నెలల చికిత్స అందించడం జరుగుతుంది.చికిత్స పూర్తి కాలం తీసుకోవాలని అవగాహనా కల్పించడం జరిగింది. కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ముపూరి రామకృష్ణ, నసీర్ అహ్మద్,ఎం ఎల్ ఎచ్ పి లక్ష్మీదేవి, ఏ ఎన్ ఎం రంగమ్మ,ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# సాలూరు అట్టహాసంగా అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం.. 100 పడకల ఆసుపత్రి సాధించి తీరుతానన్న మంత్రి సంధ్యారాణి!



**ప్రజాజ్యోతిన్యూస్**, సాలూరు పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు పట్టణంలో ప్రజల ఆరోగ్య అవసరాల కోసం నిర్మించిన "ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ - అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్"ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి. ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి పెద్దపీట:సాలూరు ప్రజలకు, ముఖ్యంగా గిరిజన ప్రాంత వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ అర్బన్ హెల్త్ సెంటర్ ను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పౌష్టికాహారం మరియు సకాలంలో వ్యాక్సిన్లు వేయించడం ద్వారా పిల్లల భవిష్యత్తు బాగుంటుందని తల్లులకు సూచించారు.

గత ప్రభుత్వంపై విమర్శలు – కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు:
గత ఐదేళ్ల పాలనలో ఈ ఆసుపత్రి నిర్మాణం పట్ల నిర్లక్ష్యం వహించారని, కేవలం పునాదులకే పరిమితం చేశారని మంత్రి విమర్శించారు. చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే నిధులు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన ఈ ఆసుపత్రిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

100 పడకల ఆసుపత్రి హామీ:సాలూరు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారు అధికంగా ఉన్నారని, అలాగే ఒడిశా సరిహద్దు ప్రాంతం కావడంతో ఇక్కడ వైద్య అవసరాలు ఎక్కువగా ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. ఈ ప్రాంతానికి ఖచ్చితంగా "100 పడకల ఆసుపత్రి" మంజూరు చేయిస్తానని, గిరిజనుల కోసం ఆసుపత్రిని సాధించి తీరుతానని ఆమె సభా వేదికగా ప్రజలకు హామీ ఇచ్చారు.

సాధారణ కాన్పులే మేలు:గర్భిణీ స్త్రీలు అనవసరంగా సిజేరియన్ ఆపరేషన?

# జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుక



**చాగలమర్రి 3( ప్రజా జ్యోతి )** చాగల మర్రి మండలం అజీమ్ బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నందు భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే గారి జయంతిని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయుల చేత సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా, మహిళల హక్కులే మానవ హక్కులని తొలి సారిగా నినాదించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేసిన అభ్యుదయవాది, సామాజిక ఉద్యమకారిని సావిత్రీబాయి పూలే గారి జయంతి జ్ఞాపకంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు పూలే గారి చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. 1997 లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదల చేశారు, పూలే గారి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రతి ఏటా జనవరి 3 వ తేదీన ఘనంగా జరుపుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయినిలు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని పూలే గారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆకాంక్షించారు.

# సావిత్రి బాయిపూలే జీవితం స్ఫూర్తిదాయకం: తోక భారతి

సావిత్రిబాయి పూలే చేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణం: నాగేశ్వరరావు నాయక్

సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**గుంతకల్లు జనవరి 3 (ప్రజా జ్యోతి):** భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయరాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితం మహిళా లోకానికి ఎంతో స్ఫూర్తి దాయకమని సావిత్రి బాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు తోక భారతి అన్నారు. శనివారం సావిత్రిబాయిపూలే 195 వ జయంతిని సావిత్రిబాయి పూలే మహిళ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్ జె పి ఉన్నంత పాఠశాలలో మరియు ఇందిరాగాంధీ ప్రాథమిక పాఠశాలలో, రైల్వే డీజిల్ షెడ్డు ఆవరణలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోక భారతి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికల విద్యకు ఎంతో పాటుపడ్డారని, అంత కుమించి స్త్రీల సమస్య లపై పని చేశారని, సావిత్రి బాయి పూలే స్ఫూర్తితో ఉపాధ్యాయు లు, ఉపాధ్యా యురాలు విధ్యాభి వద్ధి, మహిళ హక్కుల కోసం పోరాడదామని తెలిపారు. అనంతరం కే. నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ ఈ సందరరేగా పలువురు మాట్లాడుతూ 180ఏండ్ల క్రితం విద్యవిప్లవ క్రాంతి "సావిత్రిబాయి పూలే" వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేఛకే ప్రధాన కారణం..!కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే. మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే అని, భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడు గు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమా జాన్ని స్థాపించి బాల్య వివాహాలు, మూఢనమ్మ కాలను నిర్మూలన రూపు మాపటం,వితంతు పునర్వి వాహం కోసం శ్రమించారని పెర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షురాలు టి.మల్లిక, టీచర్స్ రంగస్వామి, ప్రమీల, మాధవి, బి.రామాంజనేయులు, ఎస్ జె పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు డు గోపాల్ రెడ్డి, ఇంద్ర గాంధీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, టీచర్ కవిత, ఉమామహేశ్వరి, టి. గీత పాల్గొన్నారు.

# పాలకొల్లు విశ్వ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు.

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా

ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యక్రమం.



**పాలకొల్లు జనవరి 3 ప్రజాజ్యోతి న్యూస్ :** గంజాయి, నాటుసారా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రొహిబిషన్ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పాలకొల్లు విశ్వ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.డిప్యూటీ కమిషనర్ (ఎక్సైజ్) ఏలూరు, అసిస్టెంట్ కమిషనర్ ఎనోర్స్మెంట్ ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ % ఎక్సైజ్ ఆఫీసర్ భీమవరం వారి ఆదేశాల మేరకు రూపొందించిన యాక్షన్ ప్లాన్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాలకొల్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.
ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడటమే కాకుండా మానసిక స్థితి దెబ్బతిని భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాగే మాదకద్రవ్యాల కారణంగా కుటుంబాలు, సమాజం మొత్తం ఎలా నష్టపోతుందో ఉదాహరణలతో వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన జీవితం, ప్రకాశవంతమైన భవిష్యత్తు సాధ్యమని విద్యార్థులకు హితవు పలికారు.ఈ అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఎక్సైజ్ ఎస్.ఐ. మహేష్, శాఖ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# సినిమా ఆడిషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చు..



ఆడిషన్ ఆర్గనైజర్ జిలాని భాష

**చాగలమర్రి జనవరి 2 (ప్రజా జ్యోతి) :** సినిమాలలో నటించడానికి ఆసక్తి ఉన్న యువతి యువకులు నంద్యాల జిల్లా కేంద్రంలో జరిగే ఆడిషన్ కు దరఖాస్తు చేసుకోవాలని సినిమా ఆడిషన్ ఆర్గనైజర్ గా ఎంపికైన ఎస్ కే జిలాని శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ ప్రస్తుతం యువతి యువకులు సినిమాల పట్ల ఆసక్తి కలిగి నటీనటులు కావాలని కోరుకుంటున్న సందర్భంలో నంద్యాలలో సి ఎం ఎస్ జూనియర్ కాలేజ్, ఎస్వి డిగ్రీ కళాశాల నందు ఎంపిక జరుగుతుందన్నారు. తగు సమాచారం కోసం ఎస్ కే జిలాని భాష చాగలమర్రి ,ఖాజీ నజీర్ లను సంప్రదించాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల గారి ఓ సూచన హాస్టల్ విద్యార్థులకు బాసటగా నిలిచింది...

ఆత్మకూరులోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేసిన ఆత్మకూరు ఆర్డీవో బి.పావని..



**ఆత్మకూరు జనవరి 03,ప్రజా జ్యోతి:** నూతన సంవత్సరం నాడు బొకేలు,దండలు వద్దని జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల ఇచ్చిన సూచనతో పలువురు పుస్తకాలను,పెన్నులను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. అలా వచ్చిన పుస్తకాలు పెన్నులను జిల్లా కలెక్టర్ సూచనతో శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఎస్సీ, హాస్టల్స్ లలోని బాల బాలికలకు ఆర్డిఓ బి.పావని పంపిణీ చేశారు.. ఇలా నూతన సంవత్సరం శుభాకాంక్షలు పలికే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆలోచన ఇక్కడి ఎస్సీ నిరుపేద విద్యార్థులకు సహకారం లభించడం ఎంతో సంతోషం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తమకు పుస్తకాలు పెన్నులు అందించిన జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల,ఆర్డిఓ బి.పావని కి విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్ డబ్ల్యూఓ బ్రాహ్మనందచారీ,ఎస్సీ బాలుర వసతి గృహసంక్షేమ అధికారిణి స్పందన,ఎస్సీ బాలికల వసతి గృహ సంక్షేమఅధికారిణి ఖాదరున్నిసా ఇతర సిబ్బంది పాల్గొన్నారు..

# టిడిపి యువ నాయకులు బాలేబోయిన రాజా యాదవ్, బొడ్డు ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో....

రీ సర్వే పూర్తయిన గుడినరవ గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ....


ముఖ్య అతిథులుగా పాల్గొన్న... టిడిపి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ మాజీ జెడ్పి చైర్మన్... పి చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న యాదవ్.....



**ఉదయగిరి జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):** ఉదయగిరి మండలం తిరుమలపురం పంచాయతీ లోని గుడినెరవ గ్రామ సచివాలయంలో ప్రభుత్వం ముద్రించిన నూతన భూస్వామ్య పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. టిడిపి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పట్టాదారుల పాస్ పుస్తకాలు రైతులకు ఒక వరమని, గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు, పూర్తి హక్కులు కల్పించే విధంగా పాస్ పుస్తకాలను అందించారని... గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకొని.. కరపత్రాలను తయారు చేశారని, తెలిపారు. కానీ నేటి ప్రభుత్వం రాజముద్ర ముద్రించి పాస్ పుస్తకాల పంపిణీ చేయడం లో ఎంతగానో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తీసుకొచ్చి ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తున్నారని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉదయగిరి మండల టిడిపి కన్వీనర్ సిహెచ్ బయన్న, స్థానిక సర్పంచ్ కృష్ణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, నల్లిపోగు రాజా, రమణయ్య, బొజ్జ నరసింహులు, పెద్ద వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు బాలి బోయిన రాజ యాదవ్, బొడ్డు ప్రసాద్ యాదవ్, రెవెన్యూ , సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కొవ్వాసు జగదీశ్వరి



**జనవరి..3 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి):** గత కొన్ని రోజుల క్రితం పోలవరం మండలం కార్మెల్ పురం గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురై గురై ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయి నిరాశ్రయులైన అభిమళ్ళ సత్యనారాయణ కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు , ఈ విషయాన్ని తెలుసుకున్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు శనివారం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ,ఆపదలో ఉన్న కుటుంబానికి తమ వంతు సహాయంగా 10 వేలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ప్రభుత్వంతో పాటు ప్రజా ప్రతినిధులు ,స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ఆమె తెలియజేశారు.

# కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

## ప్రజా ఉద్యమాలు ప్రతిఘటన ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం: ఐఎఫ్టియు

**గుంతకల్లు జనవరి 3 (ప్రజా జ్యోతి):** భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టీ యు) అనంతపురం కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డి కామ్రేడ్ రామస్వరూపరెడ్డి అమరత్వం వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి నినాదాలు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఐఎఫ్టియు నగర కమిటీ అధ్యక్షులు దావిద్ వహించినారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, అధ్యక్షుడు ఏసురత్నం, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర , జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, ప్రజా కళా మండలి రాయలసీమ కార్యదర్శి చంద్రప్ప ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియ న్ అనంతపురం కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డిని 1/1/2013 సంవత్సరమున మిస్సమ్మ కాలనీ స్థలాలను భూములను కబ్జా చేయాలని ప్రయత్నించిన అప్పటి కాంగ్రెస్ రాజకీయ గుండాల చేత అత్యంత అమానుషంగా హత్య చేయ బడినారు. ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామ్రేడ్ రామ్ స్వరూపరెడ్డిని 23/12/2017 తేదీన విచ్ఛిన్నకర శక్తులు రౌడీలు అత్యంత కిరాతకంగా హత్య చేయడం జరిగినది. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కుమారుడిని విప్లవ ఉద్యమం లో కొనసాగుతూ ఉండంగానే హత్యలకు గురికావడం అత్యం త బాధాకరమైనది . ఇప్పటికి పార్టీ కార్యకర్తలు, కార్మికులు, వివిధ కాలనీ ప్రజలు జీర్ణించు కోకుండా ఉన్నారు. జిల్లాలో విప్లవ ఉద్యమాన్ని అన్ని వర్గాల ప్రజల్లోనికి తీసుకు వెళ్లడంలో కామ్రేడ్ రామకృష్ణా రెడ్డి ముందు భాగాన నిలిచినా రు. నగరంలో ప్రభుత్వ స్థలాల ను ఆక్రమించి నాగిరెడ్డి కాలనీ జనశక్తి నగర్ భగత్ సింగ్ కాలనీ రామయ్య కాలనీ ఎల్బీనగర్ కళావతమ్మ కాలనీ దాదాపుగా 20 కాలనీలను ఏర్పాటు చేయడం జరిగినది. సోమిందేపల్లి ప్రాంతంలో శోత్రం భూమలను ఆక్రమించి వందలా దివంది వ్యవసాయ కూలీలకు పంచడం జరిగినది. మున్సిపల్ కార్మికులకు బైపాస్ హమాలీ కార్మికులకు గుత్తి రోడ్డు హమాలీ కార్మికులకు సత్యసాయి నీటి సరఫరా కార్మికుల కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి వారికి రావలసి న వేతనాలను బెన్ఫిట్స్ ని ఇప్పించడంలో కీలకంగా వ్యవహరించినారు. ఈయన మరణం అనంతపురం జిల్లా విప్ల ఉద్యమానికి తీవ్ర లోటుగా ఉన్నది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో 2026 మార్చి కి మావోయిస్టు ఉద్యమాన్ని అంతం చేస్తామని దండ కారణ్యం ప్రాంతంలో మావోయి స్టు నాయకులను కార్యకర్తల ను ఆదివాసులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేయడం జరుగుతున్నది. ఆదివాసులు నివసిస్తున్న దండకారణ్యం ప్రాంతంలో లక్షల కోట్ల రూపాయలు విలువగల సహజ నిక్షేపాలను ఆదాని అంబానీ జిందాల్ మిట్టల్ బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పడం కోసమే విప్లవ ఉద్యమాన్ని అణిచి వేయడం కోసం ఐదు లక్షల పారా మిలిటరీ దళాలను ఉపయోగించడం జరుగుతున్నది. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతు న్నది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదికి వచ్చి తమ నిరసనను తెలపడం జరుగు తున్నది. ఐఎఫ్టియు నగర ఉపాధ్యక్షులు నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియ న్ నాయకులు సురేష్ సూరి గుత్తి రోడ్డు హమాలి యూనియన్ నాయకులు రామకృష్ణారెడ్డి నాయుడు, బళ్లారి బైపాస్ హమాలి యూనియన్ నాయకులు రామిరెడ్డి లింగమయ్య బాలు, గార్లదిన్నె మండల నాయకులు అరుణోదయ కళాకారుడు ముత్యాలు, కూడేరు మండల నాయకులు రాజేష్, జనశక్తి నగర్ మాబు, రామి రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ ప్రజలు ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రాందాస్ నారాయణ మహేష్ ఈశ్వరయ్య లక్ష్మీనారా యణ దాదాపుగా వందమంది ప్రజలు పాల్గొనడం జరిగినది.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత కేఎల్ స్వామిదాస్ మాదిగను సన్మానించిన సర్పంచులు

**గుంతకల్లు జనవరి 3 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత కేఎల్ స్వామిదాస్ మాదిగ కు అనంతపురం జిల్లా వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా రాజు మరియు వజ్రకరూరు మండలం చాబా ల సర్పంచ్ మల్లెల జగదీష్ మరియు వెంకటం పల్లి సర్పంచ్ శివాజీ నాయక్ గార్ల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానిం చారు. వజ్రకరూర్ సర్పంచ్, జిల్లా నుండి నేషనల్ అవార్డు తీసుకున్న మోనాలిసా రాజు మాట్లాడుతూ, ఎన్నో సామాజిక ఉద్యమాల్లో సమానత్వం కోసం, అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి సామాజిక ఉద్యమ నేత మాదిగ దండోరా రాష్ట్ర నాయకుడు కేఎల్ స్వామి దాస్ అన్నగారు కి అభినంద నలు సామాజిక స్ఫూర్తికి దక్కిన అరుదైన గౌరవం అంటూ శుభాకాంక్షలు తెలిపారు. చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు రిలే నిరాహార దీక్షలు ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం గళం విప్పిన గొంతు క మా అన్న కేఎల్ స్వామిదాస్ మాదిగ ఆయనకు ఢిల్లీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడం మా అందరికీ గర్వకారణం ఆయన చేసిన పోరాట స్ఫూర్తి పట్టుద ల నిబద్ధత నిస్వార్థ సేవకు మా కృతజ్ఞతలు అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు ధన్యవాదము లు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తొలితరం ఉద్యమ నాయకులు బెంజిమెన్ మాదిగ మాట్లాడుతూ మా సోదరుడు తమ్ముడు కేఎల్ స్వామిదాస్ మాదిగ కి ఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఫౌండర్ డాక్టర్ సుమనాక్షర్ వారి చేతుల మీదుగా అవార్డు తీసుకున్నం దుకు శుభాకాంక్షలు ధన్యవాదములు. తమ్ముని ఉద్యమ స్ఫూర్తి ఢిల్లీకి వెళ్లి నేషనల్ అవార్డు అందుకోవడం మా అందరికీ సంతోషిదాయ కం. మరిన్ని అవార్డులు అందు కోవాలని ఆకాంక్షిస్తున్నాం. వెంకటం పల్లి సర్పంచ్ శివాజీ నాయక్ మాట్లాడుతూ, ఎస్సీల పట్ల అట్టడుగు వర్గాల పట్ల కేఎల్ స్వామి దాస్ మాదిగ చేసిన సామాజిక పోరాటానికి అవార్డు అందు కోవడం సంతోషం అంటూ భావితరాలకు ఆదర్శం కావాలని తెలిపారు. గుర్రం జాషువా అభ్యుదయ కళామం డలి నాయకులు ఆంథోనీ మాట్లాడుతూ మాతోపాటు సామాజిక న్యాయం కోసం సమానత్వం కోసం హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి తమ్ముడు కేఎల్ స్వామి దాస్ మాదిగ అంటూ అన్నా రు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు గుత్తి సునీత మాదిగ మాట్లాడుతూ, కేఎల్ స్వామి దాస్ మాదిగ పోరాట స్ఫూర్తి మా అందరికీ ఆదర్శం అనగారిన వర్గాల కోసం ఆయన చేసిన న్యాయపోరా టం అందరికీ ఆదర్శం.ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ భీమలింగ మాదిగ, సావిత్రిబాయి పూలే సంఘం అధ్యక్షురాలు భారతి, మండల ఉపాధ్యక్షులు జయరాం తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు ఇరుముడి బ్యాగుల పంపిణీ

అయ్యప్ప స్వాముల సేవలో ఐద్వా మహిళా సంఘం భక్తి సమర్పణ



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణంలో అయ్యప్ప స్వాముల సేవాభావానికి ప్రతీకగా ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణంలో ఇరుముడి బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం డోన్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో 200 మంది అయ్యప్ప స్వాములకు ఇరుముడి ధరించే బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ అయ్యప్ప స్వాముల చేతుల మీదుగా ఇరుముడి బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వాముల సేవలో భాగంగా భక్తి, నిష్ఠ, సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో శుభ పరిణామమని అన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న సందర్భంలో ఇరుముడి బ్యాగుల పంపిణీ భక్తులకు ఎంతో ఉపయోగకరమని, మహిళా సంఘం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని ఆలయ భక్తులు కొనియాడారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిమయ వాతావరణంతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు షమీం బేగం, మాధవి లత, లక్ష్మీదేవి, బీబీ, బి. లక్ష్మీదేవి, నక్కి శ్రీకాంతు, చిన్న రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా

కళాశాలలో కేక్ కట్తో జయంతి వేడుక



**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 3:** గుడిబండ:మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీ బాలికల కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కళాశాలలో ప్రిన్సిపాల్ మంజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. విద్యార్థినులు సావిత్రిబాయి జీవిత విశేషాలు, మహిళా విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషిపై ప్రసంగించారు. ఉపాధ్యాయులు ఆమె స్ఫూర్తిదాయక జీవితాన్ని వివరించారు.

# జైశ్రీరామ్!..జై జై శ్రీరామ్!..

# శ్రీరామనామస్మరణతో మారుమ్రోగిన కోటమైసమ్మతల్లి ఆలయప్రాంగణం!..

## ఆర్.ఎస్.ఎస్ శతజయంతి ఉత్సవాలు!..

## ఆర్.ఎస్.ఎస్,స్థాపించి100 ఏళ్ళుపూర్తైన సందర్భంగా!..

## వనవాసీ!ఆర్.ఎస్.ఎస్ స్టేట్ మెంబర్ పద్మావతి!...

## ఉమ్మడి గోదావరి జిల్లాల ధర్మ పరి రక్షణ సభ్యులు జగన్నాధం...

## చీఫ్ గెస్టు భక్త బృందం సభ్యులు ముత్యాల రామారావు...




**వి.ఆర్.పురం,జనవరి3(ప్రజాజ్యోతి)**రాష్ట్రీయస్వయం సేవక్ సంఘం కులం,జాతి,వర్గ, వైషమ్యాలు,లేకుండా క్రమశిక్షణతో ఏర్పాటు చేసిందే ఆర్.ఎస్.ఎస్.సంస్థని,ఆర్.ఎస్.ఎస్,వనవాసీ స్టేట్,ధర్మరక్షణ సమితి మెంబర్,పద్మావతి,జైశ్రీరామ్,జై శ్రీరామ్,హర్షధ్వానాల మధ్య వివరించారు.శనివారం ,వర రామచంద్రాపురం,మండల కేంద్రంలోని రామాలయం,నుండి భజన బృందం, కోలాటాలు బృందం, ముత్యాల రామారావు, ఉప్పన పల్లి,సాయి ఆధ్వర్యంలో,కోలాట నృత్యాలు చేస్తూ,భారీ ప్రదర్శనతో రేఖపల్లి కోటమైసమ్మతల్లి ఆలయ ప్రాంగణంవరకు భారీ నృత్య ప్రదర్శనర్యాలీనిర్వహించారు.ఈ సందర్భంగా స్టేట్ వనవాసీ స్టేట్ ధర్మ రక్షణ సమితి మెంబర్ పద్మావతి,మాట్లాడుతూ సంస్థను మహారాష్ట్రలోని నాగ పూర్ లో 1925 విజయ దశమి రోజు 27 సెప్టెంబర్ లో లోకేశ్ బలిరాం ఈ సం స్థను స్థాపిం చారని, అప్పటినుండి ఇప్పటి వరకు హిందూ జాతీయ వాద స ంస్థగా బలమైన పునాదులు పడ్డాయని వివరిం చారు.యువతలో నైతిక విలువ లు,భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక సేవలు ,విద్యా - సాంఘీక కార్యక్రమ వాల్లో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ఆర్.ఎస్.ఎస్,సంస్థ పని చేస్తుందని సూచించారు.హిందువుల ఆత్మగౌరవం ,సమైక్యత,వంటి లక్ష్యాల కోసం ఆర్.ఎస్.ఎస్,విస్తృతంగా! సేవలు అందించారని గుర్తు చేశారు.ఉమ్మడి గోదావరి జిల్లాల ఆర్.ఎస్.ఎస్,సభ్యులు ఎస్.ఎస్ జగన్నాధం,మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ,అధ్వానీ,వాజపాయి, ఆర్.ఎస్.ఎస్,నుండి వచ్చిన వారేనని,నేడు ప్రజలకు సేవలు అందిసున్నారని,చెప్పారు.వాజపేయి మన మధ్య లేరని సూచించారు.జైశ్రీరామ్ నినాదంతో కార్యకలాపాలు,సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. హిందూ ఐక్యత,సేవా,భారత సాంస్కృతి ప్రచుర్యాలు నిర్వహించే సంస్థ ఆర్.ఎస్.ఎస్,అని చెప్పారు. ఆర్.ఎస్.ఎస్,సంస్థలో 60 లక్షల మంది సభ్యులు,65 వేల శాఖలు ఉన్న ఏకైన హిందూ సంస్థ ఆర్.ఎస్.ఎస్,అని పేర్కొన్నారు. భారత మాతకు సేవచేసేవారు ఈ సంస్థలో ఉండొచ్చుని స్పష్టం చేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్గనైజేషన్ పేరున్న సంస్థ ఆర్.ఎస్.ఎస్,అని వివరంగా చెప్పారు.భక్తి గీతాలు,కర్ర కోలాటాలు, అద్భుతమైన నృత్యాలు ప్రేక్షకులను,ప్రజలను,భక్తులను,విపరీతంగా!ఆయకట్టుకున్నాయి.నృత్య ప్రదర్శనలో మహిళల వస్త్రధారణ హిందవామత సాంప్రదాయం ఉట్టిపడేలా ఉన్నాయి.కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో,భక్తి భావం వెల్లువిరిసిందని వక్తలు సూచించారు.ఈకార్యక్రమం మొత్తం ఆర్.ఎస్.ఎస్,కార్యకర్త ముత్యాల నాగేశ్వరరావు,పర్యవేక్షణలో ,అధ్యక్షతన ,ఆర్.ఎస్.ఎస్.శత జయంతి ఉత్సవాలు వీణులకు విందుగా భక్తులకు కనువిందుగా జై శ్రీరామ్,నినాదంతో జరిగింది.భక్త బృందం సభ్యులు ముత్యాల రామారావు,మాట్లాడుతూ,యువత భక్తి మార్గాన్ని ఎప్పుడైతే ఎంచుకుంటారో మంచి ఆలోచనలు ,వస్తాయని సూచించారు, హిందూ ధర్మాన్ని పరిరక్షణకు యువత ముందుకు రావాలని,పిలుపునిచ్చారు.డ్డిగూడెం భక్త బృందం,భజన బృందం,భక్తులు, ఆర్.ఎస్,ఎస్,కార్యకర్తలు,ప్రజలు భారీగా తరలివచ్చారు.పాల్గొన్నారు.

# రి సర్వే కార్యక్రమం పై అవగాహన

## కల్పించిన తాసిల్దార్ హేమంత్ కుమార్, యువనేత మారినేని రామకృష్ణ




**వరికుంటపాడు జనవరి 3(ప్రజా జ్యోతి న్యూస్):** వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమం లో నాలుగోవ విడత రీ సర్వే కింద తూర్పు రొంపిదొడ్ల గ్రామాన్ని కేటాయించడంతో రీ సర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తాసిల్దార్ హేమంత్ కుమార్ తెలుగుదేశం పార్టీ యువనేత మారినేని రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మల్లంపాటి సుబ్బారావు గొళ్ళ తిరుపతయ్య పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాల ద్వారా గ్రామంలోని రైతులకు సంబంధించినటువంటి ప్రతి ఒక్కరి భూమిని సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. విఆర్ఓ సర్వేర్లు ఆధ్వర్యంలో జరిగే రీ సర్వే కార్యక్రమంలో రైతులు తమకు సంబంధించినటువంటి పొలం దస్త్రాలు విఆర్ఓ కు అందించాలని అన్నారు. వారసత్వంగా వచ్చినటువంటి భూములు అలాగే ప్రభుత్వం అసైన్మెంట్ ఇచ్చినటువంటి భూములు ఇలా అన్ని రకాల భూములు రీ సర్వే చేసి రైతులకు పూర్తిస్థాయి హక్కులను కల్పిస్తూ భూ సమస్యలు లేనటువంటి గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే కార్యక్రమం గత ప్రభుత్వం తీసుకొని వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తూ గ్రామాలలో భూ సమస్యలు పూర్తిగా నిర్మూలించడానికి ఈ కార్యక్రమం కొనసాగిస్తుందని అందువలన రైతులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా యువ నేత మారినేని రామకృష్ణ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీసర్వే కార్యక్రమం ద్వారా గ్రామాల్లో భూ సమస్యలు లేనటువంటి గ్రామంగా తీర్చిదిద్దడానికి, రైతులకు తమకు సంబంధించినటువంటి భూములు హద్దుల్లో సమస్యలు లేకుండా రికార్డు నమోదులో సమస్యలు లేకుండా తీర్చిదిద్దడం కోసం రీ సర్వే ప్రాజెక్టును కొనసాగిస్తూ ప్రస్తుతం మన గ్రామం రిసర్వే కింద ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని అందువలన గ్రామంలోని ప్రజలు రైతులు తమ భూములు యొక్క హక్కులు పూర్తిస్థాయిలో రికార్డులు నమోదు హద్దులు వంటివి తేడాలను సవరించుకొని లబ్ధి పొందాల్సిందిగా కోరారు. ఎవరికైనా ఎటువంటి సందేహాలు ఉన్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులను, లేదా అధికారులను సంప్రదించి రైతులు యొక్క భూములకు సంబంధించినటువంటి పూర్తిహక్కులు పొందవలసిందిగా తెలియజేశారు. అలాగే గ్రామంలోని ప్రజలు ప్రతి సమస్యకు కార్యాలయం చుట్టూ తిరగాలంటే పని పోగొట్టుకొని తిరగటం కొంచెం ఇబ్బందిగా ఉండిద్దని అందువలన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పైన వచ్చినప్పుడు ఆయా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని తాసిల్దార్ హేమంత్ కుమార్ ను కోరారు. గ్రామంలోని ప్రజలు రైతులు ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూములు యొక్క హక్కులు పూర్తిస్థాయిలో పొందాలని అన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారినేని మల్లికార్జున్, మల్లంపాటి కొండలరావు, రేషన్ డీలర్ మల్లంపాటి వంశీకృష్ణ, చుంచు మాలకొండయ్య మల్లంపాటి ప్రసాద్, బత్తిని అక్కమ్మ, బల్లాల శాంసన్, కాకి రవి, పత్రి కోటేశ్వరరావు, నూతలపాటి ప్రసన్న, వీఆర్వో మనోహర్, నారాయణ, సర్వే అసిస్టెంట్ నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి బారినుండి భారత పౌరులను కాపాడుదాం.యుటిఎఫ్.


## ఎస్సై.మహేష్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల.




**కళ్యాణదుర్గం : జనవరి 3,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందిర్పి మండలం స్థానిక పోలీస్ స్టేషన్ నందు నేడు ఎస్ఐ.మహేష్ వారి చేతుల మీదుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో గంజాయి నుండి విద్యార్థులను కాపాడుదాం అనే పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యువతను గంజాయి మత్తు నుండి కాపాడటానికి యుటిఎఫ్ సంఘం చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు.అదే విధంగా యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని,ఇలా సామాజిక స్పృహతో సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న యుటిఎఫ్ సంఘాన్ని పోలీస్ సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సుబ్బారాయుడు,ఓబులేశు,మండల నాయకులు అనిల్,సాయితేజ,సీనియర్ నాయకులు వేణుగోపాల్ మరియు పోలీస్ సిబ్బంది,తిమ్మరాజు,శంకర్ పాల్గొన్నారు.

# రీ సర్వే పూర్తయిన గుడినరవ గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ....

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న... టిడిపి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ మాజీ జెడ్పి చైర్మన్... పి చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న యాదవ్.....




**ఉదయగిరి జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలం తిరుమలపురం పంచాయతీ లోని గుడినెరవ గ్రామ సచివాలయంలో ప్రభుత్వం ముద్రించిన నూతన భూస్వామ్య పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. టిడిపి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మాజీ జడ్పీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పట్టాదారుల పాస్ పుస్తకాలు రైతులకు ఒక వరమని, గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు, పూర్తి హక్కులు కల్పించే విధంగా పాస్ పుస్తకాలను అందించారని... గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో వేసుకొని.. కరపత్రాలను తయారు చేశారని, తెలిపారు. కానీ నేటి ప్రభుత్వం రాజముద్ర ముద్రించి పాస్ పుస్తకాల పంపిణీ చేయడం లో ఎంతగానో రైతుల హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు తీసుకొచ్చి ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తున్నారని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉదయగిరి మండల టిడిపి కన్వీనర్ సిహెచ్ బయన్న, స్థానిక సర్పంచ్ కృష్ణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, నల్లిపోగు రాజా, రమణయ్య, బొజ్జ నరసింహులు, పెద్ద వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు బాలి బోయిన రాజ యాదవ్, బొడ్డు ప్రసాద్ యాదవ్, రెవెన్యూ , సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం ఉదయభాస్కర్ ఎస్సీ కాలనీలో టీడీపీ కార్యకర్త అకస్మాత్తు మృతి


## కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన టిడిపి నాయకులు



**కూనవరం,జనవరి 03 (ప్రజాజ్యోతి) :** మండలం ఉదయభాస్కర్ ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త తుంగ ప్రసాద్ (42) శుక్రవారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మృతి చెందారు.ఈ విషాద వార్త తెలుసుకున్న స్థానిక టీడీపీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారపాక శ్రీను మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ జెకెట్రస్ట్ వ్యవస్థాపకులు డా.జమాల్ ఖాన్ రూ.3 వేలు నగదు సహాయం అందించారు. అలాగే మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు వ్యక్తిగతంగా వెయ్యి రూపాయలు అందజేయగా, గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి మరియు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారపాక శ్రీను కలిసి మరో రూ.3 వేలు ఆర్థిక సహాయం చేశారు.పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు ఏ చిన్న ఆపద వచ్చినా ముందుండి మేమున్నామంటూ భరోసా ఇస్తూ అండగా నిలిచే నాయకులుగా ఎచ్చు రవి, మారపాక శ్రీను ప్రత్యేక గుర్తింపు పొందుత ున్నారు.కార్యకర్తల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన వేళ వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందించడంలో వీరు ఎప్పుడూ ముందుంటారని స్థానిక కార్యకర్తలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి నాయకత్వమే పార్టీకి బలమని వారు అభిప్రాయపడ్డారు.మృతుడి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని నాయకులు భరోసా ఇచ్చారు.

# కొంకల్లు పంచాయతీలో కుక్కలకు రేబిస్ వ్యాక్సినేషన్

## వ్యాక్సిన్ వేయించండి - రేబిస్‌ను దూరం పెట్టండి




**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 3:** గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామపంచాయతీలో శనివారం రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమంనిర్వహించబడింది. గ్రామ పరిధిలోని వీధికుక్కలు, పెంపుడు కుక్కలకు వ్యాధి నివారణ చర్యగా ఈ టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వెటర్నరీ అసిస్టెంట్ ఈరన్న పాల్గొన్నారు. గ్రామస్థుల సహకారంతో కుక్కలకు వ్యాక్సిన్ వేయడం జరిగిందని అధికారులు తెలిపారు. రేబిస్ వ్యాధి మానవులకు ప్రాణాంతకమవుతుందన్న దృష్టితో, ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్య భద్రతే ప్రధాన లక్ష్యం. పశువైద్య శాఖ సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తాం” అని తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ ఈరన్న మాట్లాడుతూ, “కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేయడం ద్వారా గ్రామంలో వ్యాధి వ్యాప్తిని సమర్థవంతంగా నియంత్రించవచ్చు” అని వివరించారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామస్తులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి జోలికి వెళ్లకండి.. జీవితాలను పాడుచేసుకోకండి!

## చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్ పిలుపు

## చింతూరులో ఘనంగా అవగాహన సైకిల్ ర్యాలీ




**చింతూరు,జనవరి 03 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా గంజాయి రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం చింతూరులో భారీ అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు.చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్,సీఐ గోపాలకృష్ణ,ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ కల్లేరు అడ్డరోడ్డు నుండి ప్రారంభమై ఎర్రంపేట, పోలీస్ స్టేషన్ మీదుగా రాజీవ్ సెంటర్ వరకు కొనసాగింది.”గంజాయి వద్దు - జీవితం ముద్దు” అంటూ విద్యార్థులు, యువత పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ఈ ర్యాలీలో పాల్గొన్నారు.వేగంగా నడక , సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజలకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.కార్యక్రమంలో భాగంగా రాజీవ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పీ హేమంత్ మాట్లాడుతూ కీలక విషయాలను వెల్లడించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత నవంబర్ 11 నుంచి ప్రారంభమైన ఈ ప్రత్యేక డ్రైవ్ శనివారం శ్రీకాకుళంలో జరిగే కార్యక్రమంతో ముగుస్తుందని తెలిపారు.గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా లేదా రవాణా చేసే వారికి సహకరించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉమ్మడి అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత రెండేళ్ల కాలంలో సుమారు 40 వేల కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు.”గంజాయి నిర్మూలన కేవలం పోలీసులతోనే సాధ్యం కాదు. దీనికోసం సామాన్య పౌరులు, రాజకీయ నాయకులు, మీడియా మిత్రులు పూర్తిస్థాయిలో సహకరించాలి అని కోరారు.గంజాయి నిర్మూలనపై చింతూరులోని ఏపీఆర్ డిగ్రీ కళాశాల,జిల్లా పరిషత్ హైస్కూల్,భాస్కర విద్యానికేతన్ తదితర విద్యాసంస్థల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు ఏఎస్పీ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, భాస్కర విద్యానికేతన్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పలువురు ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రహదారిపై గుంతలు-ప్రమాదాలకు ఆహ్వానం

### తూలుగొండ గ్రామస్తులు, వాహనదారుల ఆందోళన



**మోతుగూడెం,జనవరి 03 (ప్రజాజ్యోతి):** చింతూరు మండలం మోతుగూడెం నుంచి సుమారు 11 కిలోమీటర్ల దూరంలో ఉన్న గూదూరు పంచాయతీ పరిధిలోని తూలుగొండ గ్రామం వద్ద ఆర్ అండ్ బి రహదారిపై ఏర్పడిన గుంతలు వాహనదారులకు తీవ్ర ప్రమాదంగా మారాయి.గ్రామానికి వాటర్ కనెక్షన్ కోసం రహదారిని రెండు చోట్ల త్రవ్వి,అనంతరం మట్టి మరియు కంకరతో తాత్కాలికంగా పూడ్చి వదిలేశారు.ఇప్పటికే సుమారు 6 నెలలు గడిచినప్పటికీ,ఇప్పటివరకు రోడ్డును శాశ్వతంగా పునరుద్ధరించ లేదు.భద్రాచలం%-%విజయవాడ%-%రాజమండ్రి ప్రధాన రహదారిలో భాగమైన ఈ మార్గంలో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్నప్పుడు అకస్మాత్తుగా గుంతల్లో పడిపోతూ ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు చోటు చేసుకున్నాయి.అలాగే నాలుగు చక్రాల వాహనాలు, ముఖ్యంగా చిన్న కార్లు ఈ గోతుల్లో పడటంతో వాహనాలు దెబ్బతిన్న సంఘటనలు కూడా నమోదయ్యాయి. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్లను త్రవ్విన కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేసిన అనంతరం రహదారిని పూర్తిగా మూసివేయకుండా నిర్లక్ష్యంగా మట్టి ఫిల్లింగ్ చేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు వెంటనే స్పందించి ఈ రెండు గుంతలను మెటల్ తారుతో పూర్తిగా పూడ్చి, రహదారిని శాశ్వతంగా పునరుద్ధరించాలని వాహనదారులు మరియు తూలుగొండ గ్రామస్తులు కోరుతున్నారు.

# మత్స్యకారుల సంక్షేమం, జీవనోపాధికి ప్రభుత్వం చర్యలు.



**జి.కొండూరు:(జనవరి 03,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు, 8688767751):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత శనివారం ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద గంగపుత్రులతో కలసి చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కోసం కృష్ణానదిలో భారీసంఖ్యలో చేప పిల్లల్ని విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే కృష్ణానదిలో మత్స్యసంపదను పుష్కలంగా పెంపొందించే క్రమంలో ప్రతి ఏడాది మత్స్యశాఖ ద్వారా చేపపిల్లలను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాజాగా 7.5 లక్షల చేపపిల్లలను కృష్ణానదిలో విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. 7.5 లక్షల చేప పిల్లలలో సుమారు 70 శాతం బ్రతుకుతాయని అన్నారు. 70 శాతం బ్రతికితే 5.25 లక్షల చేప పిల్లలు '7' నెలలలో 5.25 లక్షల కేజీలుగా ఎదుగుతాయన్నారు. దీని ద్వారా ఒక కేజీ చేప 100 రూపాయలకు గాను రూ.5.25 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తద్వారా మత్స్యకార రంగంపై, చేపల వేటపై ఆధారపడిన సుమారు 5 వేల మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు.అలాగే కృష్ణానది చేపలు అంటే ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతారన్నారు. ఈ చేపల ఉత్పత్తి స్థానికంగా చేపల వినియోగాన్ని పెంచుతుందన్నారు. ఎక్కువ పోషక విలువలు కలిగిన చేపలు ఆహారంగా లభిస్థాయన్నారు.మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ముందడుగు వేసేలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ సమావేశంలో వాడివేడి చర్చలు:

### పెన్షన్, నిరుద్యోగ భృతి అంశాలపై ప్రతిపక్ష విమర్శలు

### గుడిబండ జెడ్పిటిసి ప్రభుత్వాన్ని ప్రశ్నించగా...




**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 3:** ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిగినప్పటికీ, ప్రతిపక్ష వైయస్సార్సీపీ జెడ్పిటిసిలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.గుడిబండ మండల జెడ్పిటిసి డి.ఎం. భూతరాజు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త పెన్షన్ దరఖాస్తుకూ మంజూరు జరగలేదు. నిరుద్యోగులకు భృతి ఇవ్వడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నిత్యజీవితానికి అవసరమైన సంక్షేమ పథకాలను ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు.ఈ వ్యాఖ్యలపై ఎంపీ పార్థసారథి స్పందిస్తూ, "ప్రతిపక్షం చేస్తున్న విమర్శలు నిరాధారమైనవే. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన సమస్యలే ఇప్పటికీ ప్రభావం చూపుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోంది" అని స్పష్టం చేశారు.సభలో ఇతర సభ్యులు కూడా అభివృద్ధి పనుల పురోగతిపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం మొత్తం వాడివేడిగా సాగినప్పటికీ, చివరికి ప్రశాంతంగా ముగిసింది.

# రైతులకు అందుబాటులో లేని అగ్రికల్చర్ అసిస్టెంట్.

### గుడినరవ రైతు భరోసా కేంద్రంలో కానరాణి అగ్రికల్చర్ అసిస్టెంట్ జాడ.

### లబోదిబోమంటున్నా రైతులు.....!






**ఉదయగిరి జనవరి 3(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ఉదయగిరి మండలం తిరుమలాపురం పంచాయతీలోని గుడినెరవ గ్రామ సచివాలయంలో నీ రైతు భరోసా కార్యాలయానికి ఇప్పుడు తాళం వేసే ఉంటుందని స్థానిక రైతులు గగ్గోలు పెడుతున్నారు. శనివారం ప్రజా జ్యోతి ప్రతినిధి రైతు భరోసా కార్యాలయానికి మధ్యాహ్నం 12 గంటల 12 నిమిషాలకు వెళ్లేసరికి తాళాలు వేసి ఉన్నాయి. కార్యాలయానికి ఉనికి తెలిపే బోర్డు కూడా లేకపోవడం గమనార్హం. రైతు భరోసా కేంద్రానికి తాళం వేసి ఉండటంపై స్థానిక ప్రజలను రైతులను అడిగితే, అగ్రికల్ అసిస్టెంట్ ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళ్తారు తెలియదని వాళ్లు వాపోతున్నారు. వ్యవసాయ అసిస్టెంట్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో నిత్యం నరకం చూస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అందుబాటులో ఉండాల్సిన అధికారి, లేకపోవడంతో రైతు భరోసా కేంద్రం కి పనులు పై వచ్చే రైతులు.. అగ్రికల్చర్ అసిస్టెంట్ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఉదయగిరి మండలంలోని మా తిరుమలాపురం పంచాయతీ చాలా పెద్ద పంచాయతీ అని, వందల ఎకరాల భూమిని సాగు చేసే పంచాయితీ, అలాంటి పంచాయతీ కి రైతులు ఎంతోమంది అగ్రికల్చర్ అసిస్టెంట్ కోసం ఎదురుచూపు చూసి, ఆయన ఎలా ఉంటారో మేము ఇంతవరకు చూడలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ముందస్తుగా సలహాలు సూచనలు అందించాల్సిన వ్యవసాయ శాఖ సిబ్బంది కార్యాలయంలో కనరాకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కలుగజేసుకొని సమస్యను పరిష్కరించి మేలు చేకూర్చాలని స్థానిక రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# అన్నదాతకు స్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న ధర్మకర్త సూర్యనారాయణ

### శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**వరికుంటపాడు జనవరి 3 (ప్రజాజ్యోతి ప్రతినిధి)కె. సంతోష్ :** వరికుంటపాడు జనవరి 3 ఆంధ్రప్రభ:- వరికుంటపాడు మజారా గ్రామమైన వైకుంటపురం గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాతలుగా ప్రకాశం జిల్లా పామూరు మండలం గోపాలపురం గ్రామానికి చెందిన గాజులపల్లి శ్రీనివాసరెడ్డి విజయలక్ష్మి దంపతులు వారి కుమారులు గాజులు పల్లి సాయినాథ్ కుమార్తె స్వాతి రెడ్డి శాశ్వత నిత్య అన్నదానం కొరకు 101116 రూపాయలు దాతగా అందజేశారు. వారికి ఆలయ ధర్మకర్త పెంద్యాల సూర్యనారాయణ స్వామివారి చిత్రపటం దుశ్యాలవాతో సన్మానించారు. వారికి ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా పామూరు గ్రామానికి చెందిన సోమిశెట్టి శ్రీనివాసులు శ్రీలత దంపతులు ప్రసాదం కొరకు 30 కేజీల బెల్లాన్ని అందజేశారు. రామాపురం గ్రామానికి చెందిన రావెళ్ల నాగేంద్ర కుమార్, అరుణ కుమారి దంపతులు పుట్టినరోజు సందర్భంగా 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. దొండల వెంకటేశ్వర్లు అశ్వనీ దంపతులు 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆలయానికి వచ్చినటువంటి భక్తులు అందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దాతల అందరికీ ఆలయ ధర్మకర్త సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు స్వామివారి చిత్రపటాలతో సన్మానించారు

# మహిళా సాధికారత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం :ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జనవరి 3 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ పరిటాల శ్రీరాములు కళ్యాణ మండపం నందు పట్టణ పేదరిక నిర్మూలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే సఖి సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాయన మహిళల కోసం ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు ముందుకు తీసుకురావడం జరిగింది అదేవిధంగా అక్కచెల్లె మ్మలు బాగుండాలని ఉద్దేశం తో సఖి సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం కూడా ఎంతో సంతోషమని తెలిపారు.ఈ సఖి సురక్ష కార్యక్రమం ద్వారా 5మిల్లిలీటర్ల రక్తాన్ని ఇవ్వడం ద్వారా మహిళలు దాదాపుగా 16 రకాల వ్యాధులను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 90 శాతం ప్రభుత్వ ఆసుపత్రులలో ఐదు లక్షల వరకు ఖర్చు అయ్యేవరకు ఎక్కడైనా వైద్యం పొందవచ్చు అని ఈ కార్యక్ర మాన్ని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు.అదేవిధంగా ఇంటి లో మహిళా బాగుంటే వారి కుటుంబం బాగుంటుంది తద్వారా రాష్ట్రం కూడా బాగుపడుతుందని కాబట్టి ఈ సఖి సురక్ష కార్యక్రమాన్ని ప్రతి మహిళా మణి ఉపయోగించు కొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే

### - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్



**బద్వేల్ జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):** భారత సామాజిక చరిత్రలో పితృ స్వామిక అంధకారాన్ని చీల్చి, అణగారిన వర్గాలకు విద్యా దీపం వెలిగించిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి దార్శనికురాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో బద్వేల్ లోని స్థానిక సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విద్య, సామాజిక సంస్కరణకు అంకితమైన ఉద్యమకారిణిగా గుర్తింపు పొందారన్నారు. బాల్య వివాహానికి గురైన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో విద్యనభ్యసించి, అనంతరం 1848వ సంవత్సరంలో జ్యోతిరావు పూలే సహకారంతో పూణేలో మొదటి మహిళా పాఠశాలను స్థాపించి కుల మతాలకు అతీతంగా స్త్రీలకు విద్యనందించారన్నారు. బాల్య వివాహాలకు, వితంతు వివక్షకు వ్యతిరేకంగా మహిళా సేవా మండలి స్థాపించి పోరాడటమే కాకుండా, సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వివాహాలు, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారన్నారు. అనాధ బాలలు, స్త్రీల కొరకు ఆశ్రమాలను నడిపి బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతిల సందర్భంగా సభలు, సమావేశాలు, వేడుకలు నిర్వహిస్తున్నారే తప్ప ఆమె ఆశయ సాధనకై కృషి చేయడం లేదన్నారు. దేశంలో విద్య, సమానత్వం, దళిత-బహుజనుల హక్కులు, మహిళా విముక్తి వంటి హక్కుల సాధనలో పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆరోపించారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం విద్యావేత్తలు, మహిళా సంఘాలు, అభ్యుదయవాదులు కృషి చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, బద్వేల్ మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, సహాధ్యక్షుడు వై.రామయ్య, ట్రెజరర్ ఎ.లాజరయ్య, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్య, బద్వేలు మండల కార్యదర్శి సి.హెచ్.సాగర్, నాయకులు పి.ఆర్థర్, జి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాపాక గ్రామంలో శరవేగంగా గ్రామీణ ఆరోగ్య కేంద్రం పనులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న గ్రామీణ ఆరోగ్య కేంద్రం పనులను పొందూరు మండలంరాపాక గ్రామంలో శరవేగంగా చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆమదాలవలస శాసనసభ్యులు ,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు టీడీపీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు బలగ శంకర్ భాస్కరరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరుగుతున్న విలేజ్ హెల్త్ సెంటర్ పనులను పంచాయతీరాజ్ డి.ఈ చంద్రశేఖర్ రావు, ఏ .ఈ దయా సాగర్ పరిశీలించారు.పనుల నాణ్యత , వేగంపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు తెలుసుకున్నారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పనులను త్వరగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- 18 నెలల్లో గ్రామాల అభివృద్ధికి 11,200 కోట్లు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం
- గ్రామాల అభివృద్ధికి గణనీయమైన తోడ్పాటు
- కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ , సర్పంచుల సంఘం
- ప్రభుత్వ హామీ మేరకు సర్పంచులు , ఎంపీటీసీలు ,జెడ్పీటీసీలు, ఎంపీపీ,జిల్లా పరిషత్ చైర్మెన్ లకు గౌరవ వేతనం పెంచాలి
- స్తానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించాలి
- పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్





**శ్రీకాకుళం, ప్రజాజ్యోతి న్యూస్:**గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అదే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలోని వరం రెసిడెన్సీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఉత్తరాంధ్ర జిల్లాల ముఖ్య నాయకుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ నాయుడు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ పుష్పగుచ్చం అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు .అనంతరం 18 నెలల కాలంలో గ్రామాల అభివృద్ధికి 11200 కోట్లు విడుదల చేసిన కూటమి ప్రభుత్వానికి రాజేంద్ర ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్ చాంబర్ , సర్పంచుల సంఘం పోరాటాల ఫలితంగా తమ డిమాండ్లలో ఒకటైన వాలంటీర్ వ్యవస్థను రద్దు చేసినందుకు, అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల కాలంలోనే ఆర్థిక సంఘం నిధుల కింద సుమారు ?4,200 కోట్లను గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకి, జిల్లా పరిషత్తులకు ఎప్పటికప్పుడు విడుదల చేసినందుకు, పల్లె పండుగ మొదటి విడత కింద గ్రామాల అభివృద్ధికి 4600 కోట్లు పల్లె పండుగ రెండవ విడత కింద 2600 కోట్లు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ , ప్రధాని నరేంద్ర మోడీ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లకు గౌరవ వేతనం పెంచేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.కొన్ని ప్రాంతాల్లో ఇంకా విడుదల కాకుండా ఉన్న స్టాంప్ డ్యూటీ , ప్రొఫెషనల్ టాక్స్ నిధులను గ్రామపంచాయతీలకు అడ్జస్ట్ చేయాలని కోరారు., అలాగే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనెపు రామకృష్ణ నాయుడు, వై. వినోద్ రాజు, రాష్ట్ర కార్యదర్శి గేదుల రాజారావు, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల ముత్యాలు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రౌతు శ్రీనివాస్ అప్పలనాయుడు, విజయనగరం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సోము నాయుడు, ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలోని అన్ని నియోజకవర్గాల సర్పంచుల సంఘం అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి సావిత్రీబాయి పూలే కృషి మరువలేనిది

- ఆమె జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం
- సావిత్రీబాయి ఆశయాలను సాధించే దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమ , చేనేత పరిశ్రమల శాఖా మంత్రి సవిత



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**స్త్రీల అభ్యున్నతి, విద్యాభివృద్ధి కోసం సావిత్రీబాయి పూలే చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర బీసీ సంక్షేమ , చేనేత పరిశ్రమల శాఖా మంత్రి సవిత అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం నాడు విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ నందు రాష్ట్ర బీసీ సంక్షేమ , చేనేత పరిశ్రమల శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయ్ పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు ,విద్య ద్వారానే స్త్రీకి విముక్తి లభిస్తుందనే దృఢ సంకల్పంతో బాలికా విద్య ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఆడపిల్లలకు చదువు అందించడమే ద్యేయంగా అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం అందించేందుకు ఆమె తన జీవితాన్ని అర్పించిన గొప్ప మహిళా ఉద్యమకారిణి అని పేర్కొన్నారు. లింగ వివక్ష , కుల అసమానతల పై ఆమె చేసిన పోరాటం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.మహిళలు సావిత్రీబాయి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ తరగతులు ఎండీ ,డైరెక్టర్ మల్లికార్జున ,జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ , ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు,గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ,వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె.ఈశ్వర రావు,కుమ్మరి శాలివాహన చైర్మన్ పేరెపి. ఈశ్వర్ ,నాగవంశం డైరెక్టర్ మొకర ఆదిబాబు , వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లు పాల్గొన్నారు.

# పిఆర్ సి ను వెంటనే అమలు చేయాలి.యూటీఎఫ్ డిమాండ్.

ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ ప్రభుత్వం నెరవేర్చలేదు.

ఎంఈఓ. 1.లక్ష్మీదేవి,2.తిప్పేస్వామి చేతుల మీదుగా యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ.




**కళ్యాణదుర్గం : జనవరి 3,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందుర్పి మండలంలోని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ. 1.లక్ష్మీదేవి,ఎంఈఓ. 2.తిప్పేస్వామి వారి చేతుల మీదుగా యుటిఎఫ్ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ,నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న కూడ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీను ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని,పిఆర్సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఓబులేసు మండల నాయకులు సాయి తేజ,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జనవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం కొర్రపాడు గ్రామం నందు అట్టహాసంగా రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతులకు ఇచ్చే పట్టాదారు పాస్ పుస్తకాల మీద జగన్ ఫోటో ముద్రించడం దారుణమన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాజుపాలెం మండలంలో 13 కోట్ల 30 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కొర్రపాడు గ్రామంలోనే 1 కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు.గ్రామస్తుల వినతి మేరకు స్మశాన వాటికకు ప్రహరి గోడను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి,టీడీపీ రాజుపాలెం మండలం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎమ్మార్వో మనోహర్ రెడ్డి, ఎంపీడీవో రామనాథ రెడ్డి,డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రా రెడ్డి,కొర్రపాడు సర్పంచ్, రాజుపాలెం మండల నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# గుత్తి టౌన్ లోని సిపిఐ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ను నిర్వహించిన పోలీసులు



**గుత్తి జనవరి 3 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపూర్ జిల్లా రాజశ్రీ ఎస్పీ జగదీశ్ సార్ గారి ఆదేశాల మేరకు గుంతకల్ డిఎస్పి శ్రీనివాసులు సార్ ఉత్తర్వులు మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ ను గుత్తి టౌన్ లోని సిపిఐ కాలనీలో ఎస్ అయిన నేను మరియు మా సిబ్బందితో నిర్వహించడం జరిగింది. అనుమానిత వ్యక్తుల ఇళ్లను తనిఖీ చేసి చట్ట వ్యతిరేక చర్యలకు తావు ఇవ్వకుండా సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బెల్ట్ షాపులు మరియు గుట్కా, మట్కా నిర్వహిస్తారన్నటువంటి అనుమానితులైన ఇండ్లను కూడా తనిఖీ చేయించడం జరిగింది. అదేవిధంగా మా స్టేషన్ కేటాయించినటువంటి డ్రోన్ సహాయంతో చుట్టుపక్కల ఉన్నటువంటి పరిసరాలన్నిటిని పరిశీలించడం జరిగినది.ఎస్సై గుత్తి యుపిఎస్


# ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి

కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ.ఉమామహేశ్వర్ కుమార్



**బద్వేల్ జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటల్స్ వాసుదేవ హాస్పిటల్, శ్రీరామ డెంటల్ క్లినిక్, ప్రసాద్ డెంటల్ క్లినిక్, శ్రీనివాస హాస్పిటల్ ను డాక్టర్ ఏ. ఉమామహేశ్వర్ కుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కడప వారు ఇన్స్పెక్షన్ చేయడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ నాన్స్ ప్రకారము అన్ని వసతులు ఉండేటట్లు చూసుకుని ఫైర్ ఎన్ఓసి,బయోమెడికల్ వేస్టేజ్ మేనేజ్మెంట్, పారామెడికల్ సిబ్బంది అర్హత ల్యాబ్ టెక్నీషియన్ యొక్క అర్హత మరియు ఎక్స్రే ప్లాంటు ఎక్స్రే టెక్నీషియన్ యొక్క అర్హత ఉన్నటువంటి సిబ్బందిని నియమించుకొని హాస్పిటల్ నిర్వహించాలని, అదేవిధంగా హాస్పిటల్ యొక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రైవేటు డాక్టర్లకు సూచించారు ప్రైవేట్ హాస్పిటల్ నందు ఏదైనా సక్రమంగా లేకపోతే హాస్పిటల్ మూసివేస్తామన్నారు. కావున ప్రైవేట్ హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ యొక్క నామ్స్ ప్రకారము ప్రతి ఒక్కరు పాటించి సక్రమంగా నిర్వహించాలని ప్రైవేట్ డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ల్యాబ్ ను హాస్పటల్ యొక్క పరిసరాలను హాస్పటల్లో నిర్వహించు ఎక్స్రే ప్లాంట్లను బయో మెడికల్ వేస్ట్, ఫైర్ ఎన్ ఓ సి సంబంధించినటువంటి పత్రాలను క్షుణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. మల్లేష్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్, డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ శరత్ చంద్ర, ప్రైవేట్ డాక్టర్స్, పిఓడిటి ఆఫీసు నుండి రమణమ్మ హెచ్,ఇ, ఇ, ఓ, జిల్లా మాస్ మీడియా ఆఫీసు నుండి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మరియకుమారి, బి వెంగయ్య హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, వి శివరాం రెడ్డి,వెంకటేశ్వర్లు హెల్త్ సూపర్వైజర్స్, హెల్త్ అసిస్టెంట్స్ వి.జనార్దన్ రావు, శ్రీరాములయ్య వారు పాల్గొన్నారు.

# గుత్తిలో ఆరుగురు మక్కా బీటర్లు అరెస్ట్



**గుత్తి జనవరి 3 ప్రజా జ్యోతి న్యూస్ గుత్తి :**టౌన్ లోని అమృత టాకీస్ వెనకాల ఉన్నటువంటి ఎస్సీ కాలనీలో మట్కా నిర్వహిస్తున్నటువంటి ఈ కింది వ్యక్తులనిమాతంగి రంగమ్మ వయస్సు :55 సంవత్సరాలు, భర్త పేరు : లేట్ మాతంగి ఎల్లప్ప అమృత్ టాకీస్ వెనకవైపు %ంఓ% కాలనీ గుత్తి టౌన్ నల్ల నాగరాజు, వయస్సు :45 సంవత్సరాలు, తండ్రిపేరు :లేట్ %చీ%. వెంకటప్ప హెూరబ్ చర్చి ఏరియా గుత్తి ఆర్ఎస్ వడ్డే రాజు వయస్సు :25 సంవత్సరాలు తండ్రి పేరు శ్రీనివాసులు, సిపిఐ కాలనీ, గుత్తి టౌన్ కాసా శ్రీనివాసరెడ్డి వయస్సు :62 సంవత్సరాలు %ం/శీ% కాస రామిరెడ్డి చింతలం పల్లి గుంతకల్ మండలం షాను బాషా, వయస్సు : 62 సంవత్సరాలు, తండ్రిపేరు : లేట్ అబ్దుల్లా,గుడిపాడు గడ్డ, నంద్యాల టౌన్ తపిల మధు, వయస్సు:25 సంవత్సరాలు, %ం/శీ% నారాయణ విరుపాపురం గ్రామము పెద్దవడుగూరు మండలంపట్టుకొని వారి వద్ద నుండి 40,200/- డబ్బులని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగినది. ఎస్సై గుత్తి యుపిఎస్

# రేషన్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు - రెండు షాపులు సీజ్

నిత్యావసర సరుకుల్లో తేడాలు - విచారణకు ఆదేశం



**గుడిబండ, (ప్రజా జ్యోతి) జనవరి 3:** గుడిబండ :మండలంలోని పరిధిలో శంకరగల్లు, కె.ఎన్.పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ రేషన్ దుకాణాలపై విజిలెన్స్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డీలర్లు రేషన్ సరఫ రాలో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించి, సంబంధిత షాపులను తాత్కాలికంగా సీజ్ చేశారు.విజిలెన్స్ ఎస్సై నరేంద్ర నేతృత్వంలో జరిగిన ఈ తనిఖీల్లో, కె.ఎన్.పల్లి గ్రామంలోని 9వ నంబరు రేషన్ షాపులో బియ్యం 119 కేజీలు, జొన్నలు 13 కేజీలు, గోధుమపిండి 32 కేజీల మేరకు నిల్వల్లో తేడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే శంకరగల్లు గ్రామంలోని 16వ నంబరు షాపులో జొన్నలు 3 కేజీలు తక్కువగా ఉన్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ నవీన్ మాట్లాడుతూ, “రేషన్ సరుకుల పంపిణీలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో తేలింది. తాత్కాలికంగా షాపులను సీజ్ చేసి, పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపించాం” అని తెలిపారు.ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసర సరుకులు లక్షిత గణానికి చేరకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అమిలినేని దృష్టికి వచ్చిందంటే పని జరగాల్సిందే.


స్వంత నిధులతో మున్సిపాలిటీకి మోటార్లు,స్టార్టర్లు,పంపులు అందించిన ఎమ్మెల్యే.






**కళ్యాణదుర్గం : జనవరి 3,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గం పట్టణం లోని మున్సిపాలిటీ నందు గత కొన్ని రోజు లుగా మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమీ సోమ శేఖర్ ప్రతిరోజు వార్డుల ను సందర్శిస్తున్నారు.ఏ వార్డులోకి వెళ్ళిన మం చినీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు, కాలనీ వాసూలు అడుగు తుండటంతో చైర్మన్ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి,మంచినీటి సమస్య పరిష్కారం కావాలంటే కావలసిన 7.5 కేపాసిటీ కలిగిన ఐదు మోటార్లు,ఐదు స్టార్టర్ బాక్సులు, పది అడుగుల పంపులు ఐదు, తన సొంత నిధులతో మున్సిపాల్ కార్యాలయానికి పంపించడం జరిగింది.ఎక్కడ కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదని వెంటనే వాటిని వేయించి సమస్య పరిష్కరించాలని తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అడిగిన వెంటనే మంచినీటి సమస్య పరిష్కారానికి స్వంత నిధులతో మోటార్లు, స్టార్టర్లు, పంపులు అందించినందుకు మున్సిపల్ చైర్మన్ గారు, గౌరవ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెల్లాల దేవస్థానంలో వేలం ప్రకటన



**జనవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం వెల్లాల గ్రామంలో వెలసిన, శ్రీ చెన్నకేశవ,సంజీవరాయ, భీమ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు ,టెంకాయలు అమ్మకొనుటకు,తలనీలాలు అమ్మకొనుటకు, పూజా సామాగ్రి అమ్ముకునే హక్కుకు మరియు భక్తుల సమర్పించిన టెంకాయ చిప్పలు పోగు చేసుకునే హక్కుకు సంబంధించి, ఈ నెల 9 వ తేదీ న ఉదయం 10 గంటలకు, దేవాలయ ఆవరణంలో బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె.వి.రమణ తెలిపారు. టెంకాయలు అమ్ముకొను హక్కుకు,తల నీలాల హక్కుకు,పూజా సామాగ్రి అమ్ముకునే హక్కుకు,టెంకాయ చిప్పలు పోగు చేసుకునే హక్కుకు గడువు ఈ నెల 30 వ తేదీ నుండి,2027 జనవరి 29 వ తేదీ వరకూ ఉంటుందని, టెంకాయలు అమ్ముకునేందుకు వేలంలో పాల్గొనే వారు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, తల నీలాల కోసం పాల్గొనేవారు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, కొబ్బరి చిప్పలు పోగొట్టు చేసుకునేందుకు పాల్గొనేవారు పదివేల రూపాయలు, పూజా సామాగ్రి అమ్ముకునేందుకు పాల్గొనేవారు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు.అలాగే 2020 వ సంవత్సరము జనవరి 4వ తేదీ నుండి 2023 వ సంవత్సరము మార్చి 25వ తేదీ వరకు భక్తులు సమర్పించిన పంచలు, చీరలను ఈనెల 9వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు దేవస్థానం ఆవరణంలో బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇందులో పాల్గొనేవారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కార్యనిర్వహణాధికారి కెవి రమణ తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ముఖ్యంగా హిందువులై ఉండాలని, పాట ముగిసిన వెంటనే హెచ్చుదారుడు పూర్తి డబ్బులను చెల్లించాలని ఆలయ ఈవో తెలిపారు.

## ఈ నెల 5 న జరగబోయే రీ సర్వే పై రాపాక గ్రామంలో గ్రామసభ

- రైతులకు మేలు చేసే గ్రామసభను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- సర్వేయర్ గణపతి




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుండి ప్రారంభమయ్యే భూ రీ సర్వే కార్యక్రమానికి సంబంధించి శనివారం నాడు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేజ్ సర్వేయర్ గణపతి మాట్లాడుతూ భూ రీ సర్వే ప్రక్రియ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భూ సరిహద్దులు స్పష్టంగా నమోదు కావడం వల్ల భవిష్యత్ వివాదాలు ఉండవన్నారు. ప్రతీ రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ భూ సర్వే ద్వారా భూ రికార్డులు పారదర్శకంగా మారుతాయని , ప్రభుత్వ పథకాలు సులభంగా అందే అవకాశం ఉంటుందన్నారు. రీ సర్వే కార్యక్రమానికి రైతులు సహకారం అందించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి చిన్నం నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు సన్యాసి , స్కూల్ కమిటీ చైర్మన్ శేషగిరిరావు , వార్డ్ మెంబర్లు నరేష్ , కోటి, కార్యకర్తలు అప్పారావు, గ్రామ సర్వేర్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

## రైతు పట్టాదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ సరీయం రాజు

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వీరంకి బాలు.
బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ.



**జనవరి..3( ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ములగలంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సరీయం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రైతులు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం రైతుల పాసుపుస్తకాలలో రాజకీయ ప్రచారాన్ని ప్రవేశపెట్టి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అటువంటి విధానాలకు స్వస్తి పలికి, రాజముద్రతో అధికారికంగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందించే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులు, రైతు కూలీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ వెల్లడించారు.రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వీరంకి బాలు గారు బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ గారు సెక్రెటరీ ఊడా శ్రీనివాస్ గారు టిడిపి నాయకులు చాప రవి గారు ఆకిరెడ్డి ప్రభాకర్ గారు కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## శివాలయంలో జరిగిన అక్రమాలపై వేగంగా విచారణ పూర్తి చేయాలి - మురళి




**జనవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** శివాలయంలో అవినీతి అక్రమాలు చేసిన అధికారులపై ఉన్నతాధికారుల దృష్టికి జనసేన పార్టీ తీసుకెళ్లడం జరిగిందని అందుకే విచారణ చేపట్టడం జరిగిందని విచారణ జాప్యం చేయకుండా త్వరగా ఛేదించాలని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. ఆయన జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శివాలయములో అధికారులు చేసిన అవినీతి మీడియా సమావేశం తో పాటు రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్, డిప్యూటీ కమిషన్ గురు ప్రసాద్ దృష్టికి జనసేన పార్టీ తరఫున తీసుకెళ్లడం తో అధికారులు స్పందించడం జరిగిందన్నారు. వారి దృష్టికి తీసుకెళ్లిన పది రోజుల తర్వాత కర్నూల్ డివిజన్ కార్యాలయంలో వారిని విచారణ చేయడం జరిగింది. అధికారులు సమస్య జరిగి ఇన్ని రోజుల తరువాత విచారణ చేశారు అంటే పూర్తి అయ్యేసరికి ఎన్ని రోజులు పడుతుందో శివ భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ సమస్యను తొందరగా ముందుకు తీసుకెళ్లాలని మరోసారి జనసేన పార్టీ దృష్టికి తీసుకొచ్చారు. వీటితోపాటు రిటైర్డ్ ఈవో రామచంద్ర చార్యులు, అటెండర్ జనార్దన్ రెడ్డి ని ముందు ఈవో శంకర బాలాజీ తొలగించి కేసు నమోదు చేయిస్తే.. అతన్ని ఈయన విధుల్లోకి తీసుకొని నామా ఎరుకలయ్య ఆశ్రమం కు గోశాల లో అవినీతి, ఆశ్రమం కు సంబంధించిన రూములను నియమ నిబంధనలు పాటించకుండా నామమాత్రపు నోటిఫికేషన్ ఇచ్చి వాటిని వారి లాభాపేక్ష కోసం కేటాయించడం జరిగిందని, అవినీతి జరిగిన ప్రతి దాంట్లో అటెండర్ జనార్దన్ రెడ్డి కిలక సూత్రధారిని ఆశ్రమంకు సంబంధించిన నిధులను కమిటీ లేకపోవడం ఇష్టానుసరం అవినీతి చేశారని రామచంద్ర చార్యులు, అటెండర్ జనార్దన్ రెడ్డి పై కమిటీ వేసి విచారణ చేపడితే మరింత అవినీతి బయటపడుతుందని తెలిపారు. ఇ. ఓ రామచంద్రచార్యులు ఎక్కడ బాధ్యతలు చేపట్టిన ఏదో ఒక అవినీతి లో హస్తం తప్పకుండా ఉంటుందని శివ భక్తులు తెలపడంతో దీనిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా అవినీతి అధికారులకు శిక్షపడేలా చేస్తానని శివ భక్తులకు తెలపడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు అల్లం చంద్రశేఖర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నాం.

షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్.




**జనవరి 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** పూర్తి ఉచిత విద్య అందిస్తాం. నిర్వహణ పూర్తిగా వక్ఫ్ బోర్డు దే. మేము ఎప్పుడో చేసుకున్న పుణ్యం వల్ల మా హయాంలో ఇలాంటి మంచి పని చేయబోతున్నాం.దీనిని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టి, రాష్ట్రం మొత్తం అమలు చేస్తాం.రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ భూములను సమాజానికి ఉపయోగపడేలా వినియోగంలోకి తెస్తాం. నెల్లూరు రూరల్ లోని పరమేశ్వరి నగర్ నందు గల 13.3 ఎకరాల భూమిని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా రేపు జరగబోవు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, నెల్లూరు రూరల్ లో 13 ఎకరాల వక్ఫ్ భూమి ఉందని దానిని పరిరక్షించేందుకు ప్రహరీ గోడ నిర్మించదలిచామని తెలిపారు. 13 ఎకరాల్లోని 5 ఎకరాల్లో అన్ని సౌకర్యాలతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించదలిచి మంత్రి నారాయణ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో చర్చించామని రేపు స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు ఒక మసీదు నిర్మించేందుకు కొంత భాగం స్థలం అడుగుతున్నారని మసీదుకు స్థలం కేటాయిస్తామని మిగిలిన భూమిని వాణిజ్య సదుపాయాలకు వినియోగించి ఆదాయాన్ని పెంచి స్కూల్ మెయింటెనెన్స్ కు ముస్లింల సంక్షేమానికి ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. దాతల సహకారంతో స్కూల్ నిర్మించబోతున్నామని నిర్వహణ పూర్తిగా వక్ఫ్ బోర్డు చూస్తుందని ఇక్కడ విద్య పూర్తిగా ఉచితంగా అందిస్తామని తెలిపారు. మేము ఎప్పుడో చేసుకున్న పుణ్యం వల్ల మా హయాంలో ఇలాంటి మంచి పని చేయబోతున్నామని పేర్కొన్నారు. దీనిని పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్నామని ఇది పూర్తయిన తర్వాత రాష్ట్రం మొత్తం అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ భూములను సమాజానికి ఉపయోగపడేలా వినియోగంలోకి తెస్తామని తెలిపారు. ముందుగా రేపు స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ముందుగా గోడ నిర్మిస్తామని, స్కూల్ డిజైన్లు మొత్తం సిద్ధం చేశాక ఇంకా ఘనంగా మరో కార్యక్రమం చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహానికి వాషింగ్ మెషిన్‌ను అందజేసిన కలెక్టర్

జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లకు విద్యాసామగ్రిని పంపించిన జిల్లా కలెక్టర్
నూతన సంవత్సరం సందర్భంగా సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
పేద విద్యార్థులకు మంచి చేయాలనే కలెక్టర్ ఆలోచన పట్ల సర్వత్రా హర్షం



**జనవరి 3 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నూతన సంవత్సర కానుకగా బాలికల వసతి గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టుతూ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బీ.వీ. నగర్‌లోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహానికి వాషింగ్ మెషిన్‌ను అందజేశారు.బాలికల సౌకర్యార్థం, పరిశుభ్రతతో పాటు మెరుగైన వసతి సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో, నూతన సంవత్సర శుభాకాంక్షల సందర్భంగా సందర్శకులు అందించిన వాషింగ్ మెషిన్‌ను శనివారం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు బీసీ బాలికల వసతి గృహానికి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అందజేయడం జరిగింది.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయటానికి స్వీట్లు, బొకేలు వంటి వాటికోసం అనవసర ఖర్చు లేకుండా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో జిల్లాలోని అధికారులు, ప్రముఖులు, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయటానికి జిల్లా కలెక్టర్ గారిని కలిసెందుకు వచ్చినప్పుడు విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, డిక్షనరీలు, పరీక్షల ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు మొదలైన వస్తువులను అందించడం జరిగింది. ఈ పిలుపుకు స్పందించిన అధికారులు, ప్రజలు అందించిన కానుకలలో భాగంగా ఈ వాషింగ్ మెషిన్‌ను జనవరి 1 న కలెక్టర్ కు అందించడం జరిగింది. సదరు వాషింగ్ మెషిన్ ను శనివారం బీసీ బాలికల వసతి గృహానికి అందజేశారు. ఈ వాషింగ్ మెషిన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారి తరఫున జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి పి. వెంకటలక్ష్మి పాల్గొనగా, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యం. శ్రీదేవి , బాలికల వసతి గృహ అధికారి చైతన్య పాల్గొన్నారు.ఆత్మకూరు, కావలిలోని ప్రభుత్వ హాస్టళ్లకు విద్యా సామాగ్రి పంపిణీనూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ కు అందిన..నిఘంటువులు, లాంగ్ నోట్ పుస్తకాలు , షార్ట్ నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, పెన్సిళ్లు , పెన్స్, తదితర విద్యా సామగ్రిని ఆత్మకూరులోని సోషల్ వెల్ఫేర్ బాలుర కళాశాల హాస్టల్, బాలికల సంక్షేమ హాస్టళ్లలో, కావలిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు కలెక్టర్ ఆదేశాల మేరకు కావలి ఆర్డీవో వంశీ కృష్ణ, డిడి సోషల్ వెల్ఫేర్ పంపిణీ చేశారు. కాగా నూతన సంవత్సరం జనవరి 1 న నెల్లూరు లోని ఆర్. కె. నగర్ లో గల జనహిత - వాత్సల్య అనాధాశ్రమంలో చదువుతున్న విద్యార్థులకు 250 పుస్తకాలు, నిఘంటువులు, ఇతర విద్యా సామగ్రి, స్వీట్స్, పండ్లు స్వయంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పంపిణీ చేసిన విషయం విదితమే.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలలోని పేద విద్యార్థులకు మంచి చేయాలనే కలెక్టర్ వినూత్న ఆలోచన పట్ల పలువురు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలుపుతున్నారు.

## సీపీఐ శత వసంతాల వేడుకలను జయప్రదం చేయండి

**పెద్దకడబూరు జనవరి 3 ( ప్రజా జ్యోతి ) :** పెద్దకడబూరు : సీపీఐ శత వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి మునెప్ప పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి వీరేష్ అధ్యకతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి మునెప్ప, కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. నేడు ప్రమాదకర పరిస్థితుల్లో శ్రామిక వర్గ ప్రయోజనాలను పరిరక్షించేందుకు ఏ రూపంలో ఉన్న కమ్యూనిస్టులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కమ్యూనిస్టులు సిద్ధం కావాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా మహిళలకు 1500 రూపాయలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు, నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం ఇవ్వడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా 20 వేల రూపాయలు, ఉల్లి రైతులకు హెక్టార్ కు 50 వేల రూపాయలు ఇస్తామని అబద్ధాలు చెప్పి అధికారంలోకి రావడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందని ఆరోపించారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి వేడుకలకు లక్షలాది మంది పాల్గొంటారని తెలిపారు. కావున మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు కుమ్మరి చంద్ర, తిక్కన్న, నాయకులు నాగరాజు, వీరేష్, హుస్సేన్ బాషా, గోపాల్, సర్దార్ పటేల్, హనుమంతు, కమిటీ సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.



# అది కూటమి ప్రభుత్వ వైఫల్యం కాదు - గత పాలకుల పాపం!

వాస్తవాలు తెలుసుకోకుండా విషం చిమ్మే రాతలు మానుకోండి - ఎమ్మెల్యే మాధవి హితవు




**జనవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రిమ్స్ ఆవరణలో నిరుపయోగంగా పడి ఉన్న 108 వాహనాల దుస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమంటూ ఓ పత్రికలో వచ్చిన తప్పుడు కథనాన్ని కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి తీవ్రంగా ఖండించారు. కేవలం పత్రికలో పేజీలు నింపడానికి, ప్రభుత్వంపై బురద చల్లడానికి వాస్తవాలను దాచిపెట్టి వార్తలు రాయడం సిగ్గుచేటని ఆమె మండిపడ్డారు. పత్రికలో ప్రచురించిన ఆ వాహనాలు ఈరోజు పాడైనవి కావని, గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే అవి రిమ్స్ ఆవరణలో తుప్పు పట్టి పోయాయని ఆమె స్పష్టం చేశారు. తాను 2023లో ప్రతిపక్షంలో ఉండి ప్రచారం చేస్తున్నప్పుడే ఆ వాహనాల దుస్థితిని ఫోటోలు తీయడం జరిగిందని, నాడు వాటిని రిపేర్లు చేయించకుండా, కనీసం స్పేర్ పార్ట్స్ దొంగలు ఎత్తుకెళ్తున్నా పట్టించుకోని గత పాలకులు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కడప నగరానికి 6 కొత్త అంబులెన్స్ లు మంజూరు చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించిందని, సూపర్ సిక్స్ పథకాలతో ప్రభుత్వం బ్రహ్మాండంగా ముందుకు వెళుతుంటే ఓర్వలేక ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు పత్రికకు చిత్తశుద్ధి ఉంటే, 2019లో చంద్రబాబు నాయుడు ఎస్సీ, ఎస్టీల స్వయం ఉపాధి కోసం కేంద్ర నిధులతో మంజూరు చేసిన ట్రాక్టర్లు, ప్రొక్లైన్లు, ఆటోలను కేవలం బాబుకి పేరు వస్తుందనే అక్కసుతో మహిళా ప్రాంగణంలో పడేసి, నిరుపయోగంగా మార్చిన గత పాలకుల పాపం గురించి వార్త రాయాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో ఆ వాహనాల టైర్లు, బ్యాటరీలు దొంగలపాలైనప్పుడు ఈ పత్రిక ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. రిమ్స్ లో స్క్రాప్ కింద మారిన వాహనాలను తొలగించి, ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే కలెక్టర్ తో చర్చించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని ఆమె తెలిపారు. అనవసరంగా తప్పుడు రాతలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని, ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని బాధ్యతాయుతమైన వార్తలు రాయాలని ఎమ్మెల్యే మాధవి హితవు పలికారు.

## అంధుల పాలిట ఆత్మబంధువు లూయిస్ బ్రెయిలీ!

బ్లైండ్ స్కూల్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి



**జనవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను తెరిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఫ్రెంచ్ విద్యావేత్త, బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా శనివారం కడప నగరంలోని శంకరాపురం బ్లైండ్ స్కూల్‌లో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి లూయిస్ బ్రెయిలీ సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొండయ్య స్వామి ఆలయ చైర్మన్ రెడ్డయ్య యాదవ, ట్రెజరర్ శ్రీను, చిన్నబాబు, హాజీ వలి, 8వ డివిజన్ కార్పొరేటర్ బాలకృష్ణ రెడ్డి, 48వ డివిజన్ ఇంచార్జి శివ రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్య నారాయణ, ఆర్గనైజేషన్ సెక్రటరీ శిలాస్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

ఎటపాక మండలవ్యాప్తంగా ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఎటపాక జనవరి 03 (ప్రజాజ్యోతి):** మహిళలు, దళితులు విద్యకు దూరంగా ఉంచబడిన కాలంలో సమాజపు ఆంక్షలను ఛేదించి విద్య ద్వారానే విముక్తి సాధ్యమని నిరూపించిన ధైర్యశాలి సావిత్రిబాయి పూలే అని ఆదిత్య స్కూల్ చైర్మన్ కడియాల వెంకట్, గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎటపాక మండలంలోని తోటపల్లి, గౌరీదేవిపేట, నందిగామ, నెల్లిపాక, లక్ష్మీపురం, కన్నాయిగూడెం, గుండాల ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కార్యాలయాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ 1848లోనే పూణేలో బాలికల పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఆమె పోరాటాల ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. నేటి యువత విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య భారతీ పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమం





**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 03 :** చాగలమర్రి గ్రామంలో చైతన్య భారతీ పాఠశాలలో సంక్రాంతి పండగ సందర్భంగా ముందస్తు ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల తల్లులు పాల్గొని ఈ ముగ్గుల పోటీలు ఘన విజయం చేశారు. అదే విధంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మండల విద్యాశాఖ అధికారులు అనురాధ, మరియు న్యామతుల్లా మొదటి బహుమతి 2000 రూపాయలు , రెండవ బహుమతి 1000 రూపాయలు , మూడవ బహుమతిగా 700 నాలుగవ బహుమతి గా 500 రూపాయలు అందజేశారు. అంతే కాకుండా అయిదవ బహుమతి నుంచి పదవ బహుమతి వరకు గెలుపొందినవారికి చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ మల్లిఖార్జున ,పాఠశాల ఏవో, పి ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ, బాలయ్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## బి యస్ పి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



గుంతకల్లు జనవరి 3 (ప్రజా జ్యోతి): పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ (బి.యస్.పి) ఆధ్వర్యంలో ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతార క్రాంతి జ్యోతి, చదువుల తల్లి సావిత్రీ బాయి పులే 195 జయంతిని బి.ఎస్.పి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బి. యస్. పి జిల్లా ఇంచార్జ్ బైనేని శ్రీనివాస రాజు మాట్లాడుతూ " ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రీ బాయి పూలే ఒకరని, ఆమే దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయిని అని బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతు లు విద్య,సాంఘిక దురాచారా లు, సతీ సహగమనం,బాల్య వివాహాలు సావిత్రీ బాయిని కదిలించాయని, సాంఘిక దురాచారాలను నిర్మూలన కోసం ఉద్యమాలు చేశారని ప్రతి మహిళా సావిత్రి బాయి పూలే ని ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఉపాధ్యక్షురాలు యం. జామిని, పట్టణ ఇంచార్జులు యల్. సి. హెచ్. సుధాకర్, యం. జె. విల్సన్, ఉపాధ్యక్షు రాలు సాజిదా బేగం, కోశాధి కారి వై. ఎర్రిస్వామి, నాయకు లు నెలగొండ బోయ రామచం ద్రప్ప, కసాపురం నారాయణ, అల్లాబకాష్, మహిళా నాయ కురాళ్లు జయమ్మ, టి. యం. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తికోట శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో పౌర్ణమి పూజలు



**గుత్తి జనవరి 3 ప్రజా జ్యోతి న్యూస్** : గుత్తి కోట లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు జరిగాయి. ఆలయ కమిటీ సభ్యుడు అంజి మాట్లాడుతూ.. పౌర్ణమి పూజల అనంతరం భక్తులకు ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## ఏపీపీఎస్ శాఖా పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి -%డీఆర్వో గంగాధర్ గౌడ్



**బాపట్ల జనవరి 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న శాఖపరమైన పరీక్షలను ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ తెలిపారు. శనివారం బాపట్ల కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు ఆరు రోజుల పాటు శాఖా పరీక్షలు జరగనున్నాయని చెప్పారు. వేటపాలెం మండలం నాయనపల్లి గ్రామంలోని అయాన్ డిజిటల్ జోన్ %-% ఆన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ఆబ్జెక్టివ్, కన్వెన్షనల్ విధానాల్లో జరుగుతాయని, ఆబ్జెక్టివ్ పరీక్షలకు 1474 మంది, కన్వెన్షనల్ పరీక్షలకు 735 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులకు ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలో శుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతులు పకడ్బందీగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని, ఆరు రోజుల పాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల భద్రత దృష్ట్యా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. సెల్‌ఫోన్లు పూర్తిగా నిషేధమని, పుస్తకాల ఆధారంగా రాసే పరీక్షలకు పాఠ్యపుస్తకాలు, సర్వీస్ పుస్తకాలు మాత్రమే అనుమతిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మల్లికార్జున్ రావు, చీఫ్ సూపరింటెండెంట్ భాను ప్రకాష్, వేటపాలెం, బాపట్ల తహసీల్దార్లు గీతారాణి, సలీమా తదితర అధికారులు పాల్గొన్నారు.

## చౌడూరు పొలాల్లో రైతులకు అండగా రాచమల్లు

**జనవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామపరిధిలోని సాగు భూమిని ఎటువంటి నోటీసులు, చట్టపరమైన చర్యలు లేకుండా ఏపీఐఐసీ పేరుతో నిర్దాక్షిణ్యంగా పంట పొలాలను ఖాళీ చేయాలని, దారికోసం అనే నెపంతో రైతులను బూతులు తిడుతూ, భయ భ్రాంతులకు గురిచేసి దౌర్జన్యకాండాకు తెరతీసిన తెలుగుదేశం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, తమను చంపిన తరువాతనే తమ పొలాలు స్వాధీనం చేసుకోవాలని, జెసిబి, డోజర్ లను అడ్డుకున్న ఆ ప్రాంత రైతులు. రైతులతోపాటు అక్కడే ధర్నాకు దిగిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి.

## బ్లాక్ స్పాట్ల సవరణతో రోడ్డు ప్రమాదాలకు చెక్ -జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి




**బాపట్ల జనవరి 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** జిల్లాలో గుర్తించిన రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్లను సమర్థవంతంగా సరిచేస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె. పరంధామ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బాపట్లలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు ఇంజినీరింగ్ విభాగాలు, పోలీస్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలో నమోదవుతున్న రోడ్డు ప్రమాదాల్లో సుమారు 50 శాతం వరకు ఇప్పటికే గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్దే జరుగుతున్నాయని, ఈ ప్రాంతాల్లో తక్షణమే ఇంజినీరింగ్ సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు మలుపులు, సైన్ బోర్డులు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే, వాహనాల అతివేగాన్ని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల అవగాహన కార్యక్రమాలపై కూడా సంబంధిత శాఖలతో చర్చించారు. సమీక్ష సమావేశం అనంతరం జిల్లా రవాణా శాఖ, రోడ్డు ఇంజినీరింగ్ విభాగాలు, పోలీస్ అధికారులు కలిసి గుర్తించిన బ్లాక్ స్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడ అవసరమైన మార్పులపై ప్రాథమికంగా నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు డి.బి.వి. రంగారావు, ఎన్. ప్రసన్న కుమారి, ఆర్ అండ్ బి జిల్లా ఇంజినీరింగ్ అధికారి ఎం. నళిని, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి. వసంత కుమార్, వెదుళ్లపల్లి ఎస్ఐ పి. భాగ్యరాజు, డీటీఆర్‌బీ ఏఎస్పై కె. వివేక్ కుమార్, ఎన్‌హెచ్%-%216 రెసిడెంట్ ఇంజినీర్ సౌరభ్ సింగ్, ఎన్‌హెచ్%-%16 రూట్ మేనేజర్ రాకేష్ గౌడ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఆటోలో రూ. 4 లక్షల విలువైన బంగారు, వెండి నగలతో కూడిన బ్యాగ్ మరచిపోయిన మహిళ

సి.సి కెమెరాల సాయంతో కొద్ది గంటల్లోనే ఆటోను గుర్తించి బ్యాగ్ అప్పగించిన చిన్నచౌకు పోలీసులు..పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ!



**జనవరి 3 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : ఓ మహిళ 4 లక్షల విలువైన బంగారు, వెం డి ఆభరణాలతో కూడిన హ్యాండ్ బ్యాగ్ ను ఆటో నుండి దిగే సమయంలో మరచిపోయి దిగిపోయింది. దీంతో, ఇంటికి వెళ్ళాక హ్యాండ్ బ్యాగ్ లేనట్లు గుర్తించి చిన్నచౌకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. చిన్నచౌకు సి.ఐ జి.ఓబులేసు తక్షణమే స్పందించి సి.సి కెమెరాల సాయంతో ఆటోను గుర్తించి అందులో సీట్ వెనక వైపు భాగంలో ఉన్న హ్యాండ్ బ్యాగ్ ను తీసుకుని బాధితురాలికి అందచేశారు. హ్యాండ్ బ్యాగ్ అందుకున్న మహిళ చిన్న చౌకు సి.ఐ జి.ఓబులేసు కి, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియచేశారు. వివరాలు....కడప సిటీ, ప్రకాష్ నగర్ కు చెందిన కొమ్మునూరి మానస అనే మహిళ బద్వేలు కు వెళ్లి 02.01.2026 వ తేదీన రాత్రి సుమారు 07.30 గంటలకు కడపకు వచ్చి కడప బస్టాండ్ వద్ద నుండి ఆటో తీసుకొని తన లగేజ్ బ్యాగులు మరియు పిల్లలతో పాటుగా ఇంటికి వెళ్లారు. తర్వాత తన హ్యాండ్ బ్యాగ్ చూసుకోగా కనపడలేదని, చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా వెంటనే చిన్నచౌక్ పోలీసులు స్పందించి సీసీ కెమెరాలు చెక్ చేసి ఆటోను గుర్తించి ఆటో డ్రైవర్ అయిన కడప సిటీ, బి. కె. ఎమ్ స్ట్రీట్ కు చెందిన షేక్ ఖాజామొహిద్దీన్ ను పిలిపించి, ఇప్పటికీ ఆటోలో వెనుక వైపు చూడకుండా అలాగే ఉండిన హ్యాండ్ బ్యాగ్ ను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న 50 గ్రాములు బరువు గల బంగారు వస్తువులు, సుమారు 100 గ్రాములు బరువు గల వెండి వస్తువులను, వాటి విలువ సుమారు 4 లక్షల రూపాయలను చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఓబులేసు, సబ్ ఇన్స్పెక్టర్లు రాజరాజేశ్వర రెడ్డి,రవికుమార్ లు భాదితురాలుకి అప్పగించారు. ఆటోడ్రైవర్ ఖాజా మొయిద్దీన్ ప్రశంసించి, ఆటోడ్రైవర్ నిజాయితీ గుర్తించి ఆటోడ్రైవర్ కు 5 వందల రూపాయలు ప్రోత్సాహకం అందచేశారు.

## శ్రీ చౌడేశ్వరి దేవి సన్నిధిలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి



**పెద్దకడబూరు జనవరి 3 ( ప్రజా జ్యోతి ) :** పెద్దకడుబూరు మండలం హనమాపురం గ్రామంలో జరిగిన శ్రీ చౌడేశ్వరి దేవి మహోత్సవం లో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించిన కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి గారి సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు వారికి గ్రామ నాయకులు, ఆలయ పూజారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సన్మానించి ఆశీర్వదించారు అనంతరం పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి రథోత్సవం లో పాల్గొన్ని అందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కృప ఎల్లప్పుడు అందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దయ్య పాల్గొన్నారు

## టీడీపీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎటపాక టీడీపీ బృందం



**ఎటపాక,జనవరి 03 (ప్రజాజ్యోతి):** టీడీపీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురా లు ఎం. తేజోవతిని ఎటపాక మండల టీడీపీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు .రంపచోడవరం ఎమ్మెల్యే నివాసం వద్ద ఆమెను కలిసిన ఎటపాక టీడీపీ బృందం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ బృందంలో ఎటపాక మండల టీడీపీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి గారికి,అలాగే నియోజకవర్గ అధ్యక్షురాలు తేజోవతికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతన జిల్లాను ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలియజేస్తూ, ఎటపాక మండలంలోని పలు ప్రజా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పడుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,